
నవతెలంగాణ

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 12 జనవరి 2023



బడి ఈడు పిల్లలను బడికి పంపించాలి



నవతెలంగాణ-తొగుట

బడి ఈడు పిల్లలను బడికి పంపించాలని ఎంఈఓ యాదవ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యాశాఖ ఆదేశాల మేరకు మండలంలో ఈ నెల 18వ తేదీ వరకు పాఠశాలకు వెళ్లకుండా బడి బయట ఉన్న పిల్లలు ఎంత మంది ఉన్నారనే సర్వేను క్లస్టర్ పరిధిలోని పాఠశాలల్లో సీఆర్పీలు చేస్తున్నారని తెలిపారు. ఆయా గ్రామాలలో 6 నుం డి 14 సంవత్సరాల లోపు పిల్లలందరూ,15 నుండి 19 సంవత్సరాల పిల్లలందరినీ బడి బయట కాకుండా బడిలోని ఉండేలా పిల్లల తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించారు. గుడి కందుల కాంప్లెక్స్ పరిధిలోని చిన్న ముత్యం పేట, వరదరాజుపల్లి,లింగంపేట,గోవర్ధనగిరి గ్రామా లలో ఇంటింటి నిర్వహించి నట్లు తెలిపారు.గోవ ర్ధనగిరి మధిర గ్రామం చిన్న ముత్యం పేట లో 4 విద్యుర్థులు ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు.18 వ తేదీ వరకు మండల వ్యాప్తంగా ఎంతమంది ఉన్న సమాచారాన్ని పై అధికారులకు అందిస్తామ ని చెప్పారు.

సీఎం కేసీఆర్ ప్రధాని కావాలని ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు భారతదేశ ప్రధాని కావాలని కోరుతూ రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ రవీందర్ సింగ్ మంగళవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని మల్లాయిపల్లిలో గల రేకులకుంట మల్లికార్జున స్వామి, ఎల్లమ్మ దేవిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అన్ని రాష్ట్రాల్లో గెలుపొందాలని, సీఎం కేసీఆర్ భారత ప్రధాని కావాలని ఆకాంక్షించారు. కెసిఆర్ భారత ప్రధాని అయ్యాక ఇదే మల్లన్న ఆలయానికి వచ్చి పెద్ద ఎత్తున పట్నాలు వేసుకుందామని చెప్పారు.రేకులకుంట మల్లన్న,ఎల్లమ్మ ఆలయాలను అభివద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ దష్టికి తీసుకెళ్తానన్నారు. గొల్ల కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్ యాదవ్,ఆలయ చైర్మన్ ఆర్.రమేష్,మండల సర్పంచ్లు,ఎంపీటీసీలు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పలువురు ఉన్నారు.

కదం తొక్కిన.. రవాణారంగ కార్మికులు

- ఆటో, ట్రాలీలతో భారీ ప్రదర్శన
- రెండు రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా జీపు జాత
- సంక్షేమ బోర్డు సాధించే వరకు పోరాటం
- సంఘర్ష యాత్ర ముగింపు సభలో వక్తలు









నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిది

రవాణా రంగ కార్మికులు కదం తొక్కారు. ఆటో, ట్రాలీ, ఇతర వాహనాలతో భారీగా తరలి వచ్చిన కార్మికులు సంగారెడ్డి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రవాణా రంగ కార్మికుల సమస్యల్ని అధ్యయనం చేయడంతో పాటు వారిని సంఘటితం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సాగిన సంఘర్ష యాత్ర బుధవారం సంగారెడ్డికి చేరుకుంది. సిద్ది పేట పర్యటన ముగించుకున్న యాత్ర బృందం మధ్యాహ్నం రుద్రారం, కందిలో కొనసాగిన యాత్ర పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి సంగారెడ్డి బస్టాండ్ సెంటర్కు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా తరలి వచ్చిన రవాణా రంగ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆటోలు, ట్రాలీలు, ఇతర వాహనాల్లో వచ్చిన కార్మికులు ర్యాలీలో పాల్గొన్నారు. ఆటో, ట్రాలీ, ప్రయివేట్ స్కూల్ బస్సులు, ప్రయివేట్ బస్సు, ఆర్టీసీ అద్దె బస్సులు, కార్లు, జీపులు, లారీలు ఇతర వాహనాల డ్రైవర్లు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. సంఘర్ష యాత్ర బృందానికి ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వీరయ్య, పుప్పాల శ్రీకాంత్తో పాటు రాష్ట్ర నాయకులు వీఎస్రావు, కూరపాటి రమేష్, మల్లికార్జున్, బీరం మల్లేశం వంటి రాష్ట్ర నాయకులకు రవాణా రంగ కార్మికులు సన్మానించారు. సంఘర్ష యాత్ర తమ హక్కుల కోసమే నిర్వహిస్తున్నందన రవాణా రంగంలోని వివిద వాహనాలకు చెందిన యూనియన్ల తరపున ఉద్యమ నిధిని అందజేశారు. రవాణా రంగ కార్మికుల ఉద్యమానికి వివిద కంపెనీల కార్మికులు, కేవీపీఎస్, అంగన్వాడీ యూనియన్ నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

సంక్షేమ బోర్డు సాధించే వరకు పోరాటాలు: చుక్క రాములు

రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసే వరకు పోరాటాలు చేస్తామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు స్పష్టం చేశారు. సంఘర్ష యాత్ర ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం పని చేయడం ఒక బాధ్యత అని గుర్తు చేశారు. ప్రజలు అందులో కార్మికులకు విద్య వైద్యం, మంచినీరు, బీమా వంటి సంక్షేమం కోసం బోర్డను ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలో రవాణా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే పోరాటాలకు సీఐటీయూ అండగా నిలుస్తుందన్నారు. సిద్ది పేట, ప్రజ్ఞాపూర్, సంగారెడ్డి పట్టణాల్లో సీఐటీయూ పోరాడిన ఫలితంగానే కార్లు, ఆటోలకు అడ్డా స్థలాలు వచ్చాయన్నారు. పోలీసులు, ఆర్టీఎ అధికారుల వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. ఎఐఆర్టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.వీరయ్య, పి.శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో సాగిన సంఘర్ష యాత్రకు కార్మికులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారన్నారు. రవాణా రంగంలోని కార్మికుల జీవన పరిస్థితులు కడుదయనీయంగా ఉన్నాయనే విషయాలు తమ యాత్ర ద్వారా తెలిశాయన్నారు. సంక్షేమ బోర్డును సాధించుకోవాల్సిన అవసరముందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన మోటర్ వాహన చట్టం 2019ను రద్దు చేయాలని డిమాండ్ చే శారు.

సంఘర్ష యాత్ర స్ఫూర్తితో సమరశీల ఉద్యమాలు: బి.సాయిలు

రాష్ట్ర వ్యాప్తంగా సాగిన సంఘర్ష యాత్ర స్ఫూర్తితో రాబోయే కాలంలో రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమరశీలంగా పోరాడాల్సిన అవసరముందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సాయిలు పిలుపు నిచ్చారు. రాష్ట్ర వ్యాప్త యాత్రతో పాటు సంగారెడ్డి జిల్లాలో రెండు రోజుల పాటు నిర్వహించిన జీపు యాత్ర సందర్భంగా అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. జహీరాబాద్ సెంటర్లో కార్ల అడ్డాను తొలగిస్తే సీఐటీయూ ఆధ్వర్యంలో కార్లతో ప్రదర్శన చేసి మున్సిపల్ కమీషనర్ కార్యాలయాన్ని ముట్టిడించిన ఫలితంగానే త్వరలోనే అడ్డా కోసం స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నారాయణఖేడ్, కంగ్టి, జోగిపేట, జహీరాబాద్ వంటి సెంటర్లలో అడ్డాల సమస్యలన్నాయన్నారు. నిత్యం పోలీసులు వేధింపులకు గురి చేయడం, పెనాల్టీలు వేయడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి మాట్లాడుతూ జిల్లాలో రవాణా రంగంలోని కార్మికులు ఐక్యంగా పోరాడాలని కోరారు. రాబోయే కాలంలో కార్మికులు చేసే పోరాటాలకు సీఐటీయూ జిల్లా కమిటీ అండగా నిలుస్తుందన్నారు. ఈ సభలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యం, అంగన్వాడీ నాయకురాలు మంగ, రవాణా రంగ కార్మికులు వెంకటేష్, మధు, మహేందర్, అన్వర్, సాయి, మల్లేష్, శ్రీనివాస్, రాహుల్ పాల్గొన్నారు.

పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-మర్కుక్

రైతులు యాసంగిలో సాగు చేసిన పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులకు అందజేయాలని మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి సూచించారు. మర్కుక్, ఎర్రవల్లి దామరకుంట, గ్రామాలలో పంట నమోదు చేశారు. ఈ వివరాలు ధాన్యం కొనుగోలు తో పాటు ప్రభుత్వం అమలుచేసే వివిధ ప్రణాళికలు ఉపయోగపడతాయి అని రైతులకు వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రజినీకాంత్, అశ్విని తదితరులున్నారు.

మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలో ఇటీవలే మరణించిన భవన నిర్మాణ రంగాల కార్మికుల కుటుంబాలను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం బుధవారం పరామర్శించారు. అంక్షాపూర్ గ్రామానికి చెందిన దేవులపల్లి యాదయ్య, పాలమాకుల గ్రామానికి చెందిన ఏటి హరికష్ణ కుటుంబాలను జిల్లా అధ్యక్షులు దుంబాల శ్రీశైలం, రాష్ట్ర నాయకులు గంధ మల్ల కనకయ్య, సిద్దిపేట టౌన్ ఉపాధ్యక్షులు, హౌసింగ్ బోర్డ్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రంగు అశోక్ గౌడ్, మరి కొంతమంది కలిసి మతుల కుటుంబాలను పరామర్శించారు. వారి కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యులు చంద్రం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు.

డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాలేదని వ్యక్తి ఆత్మహత్యా యత్నం

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాలేదనే దిగులుతో వ్యక్తి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన సిద్దిపేటలో చోటు చేసుకుంది. ఇప్పటికే సిద్దిపేటలో వ్యక్తి ఆత్మహత్య చేసుకుని మరణించిన ఘటన మరువకముందే మరో సంఘటన వెలుగు చూసింది. సిద్దిపేట మండలం చిన్న గుండవెల్లి గ్రామానికి చెందిన గద్దల కొమురయ్య డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాలేదని సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తాలో బుధవారం సాయంత్రం ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే కిందకు దూకే ప్రయత్నం చేశాడు. పోలీసులు కొమురయ్యను రక్షించారు.

పండుగ పూట పేదలను పస్తులు ఉంచుతారా

నవతెలంగాణ-గజ్వేల్

పండుగ పూట పేదలు పస్తుల్ని ఉండే అవకాశం ఉందని, ఇప్పటివరకు రేషన్ షాపులకు బియ్యం రాలేదని బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ ఎల్కంటి సురేష్, బీజేవైఎం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు మనోహర్ యాదవ్ అన్నారు. బుధవారం గజ్వేల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మరో రెండు రోజుల్లో సంక్రాంతి పండుగ ఉండగా... ఒకటో తేదీన రావాల్సిన బియ్యం ఇప్పటివరకు పంపిణీ చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన బియ్యం స్టాక్ ను రేషన్ షాపులకు పంపకుండా జాప్యం చేస్తుందన్నారు. సాధారణంగా ప్రతి నెల ఒకటో తేదీ నుంచి బియ్యం పంపిణీ ప్రారంభం అవుతుంది 11 రోజులు గడిచిన రేషన్ ఇవ్వకపోవడం పేదలపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందన్నారు. లాక్ డౌన్ విధించిన తర్వాత పేద ప్రజల కోసం 2020 ఏప్రిల్ 1 నుంచి దేశమంతా ఉచిత రేషన్ పంపిణీ ప్రారంభించి 2023 సంవత్సరానికి కూడా పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్న ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీ దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం పండగ పూట పేదలు పస్తులు ఉండాల్సిన పరిస్థితికి దిగజార్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటనే బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిజెపి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి శివకుమార్, ఎస్సీ మోర్చా గజ్వేల్ మండల అధ్యక్షుడు మన్నె శేఖర్ పాల్గొన్నారు.

అవినీతి అధికారులపై చర్యలు తప్పవు

నవతెలంగాణ-మద్దూరు

ఉపాధి హామీ పనులలో అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తప్పవని సిద్దిపేట డీఆర్డీవో పీడీ గోపాలరావు అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో 2020 జనవరి నుంచి 2022 మార్చి వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై 14వ విడత సామాజిక ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్రావు మాట్లాడుతూ గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులలో అంగన్వాడీ టీచర్లకు, మరణించిన వారికి ఉపాధి హామీ పనులు కల్పించి బిల్లులు చెల్లించినట్లు నిర్ధారణ అయిందని, బిల్లులను వెంటనే రికవరీ చేయాలని, బిల్లులు చెల్లించిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్డీఓ అడిషనల్ పీడీ కౌశల్య, అబుడ్స్ మెయిన్ ఖాన్, అడిషనల్ విజిలెన్స్ ఆఫీసర్ ప్రభాకర్, ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ , ఎంపీవో ఖాజా మొయినుద్దీన్ ఈసి పరశురాములు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం అందించాలి

నవతెలంగాణ-గజ్వేల్

అంగన్వాడీ సెంటర్లు గర్భిణులకు, చిన్నారులకు ప్రతిరోజూ పౌష్టికాహారం అందించాలని గజ్వేల్ మండల జాలిగామ ఎంపీటీసీ బూరుగుపల్లి రాజిరెడ్డి అన్నారు. బుధవారం జాలిగామ రెండవ అంగన్వాడి సెంటర్ పలువురు గర్భిణుకు సీమంతం నిర్వహించారు. గర్భిణీలకు బాలింతలకు రక్తహీనత గురించి చెప్పడం జరిగింది ఎస్ ఏ ఎం, ఎంఏఎం పిల్లలకు బరువు ఎత్తు గురించి ప్రీస్కూల్ కోర్సు చెప్పడం జరిగిందన్నారు. అనంతరం గజ్వేల్ సిడిపిఓ వెంకట రాజమణి సూపర్వైజర్ భవాని అంగన్వాడి సెంటర్ లో ఇచ్చే ప్రతి ఒక్క ఐటెం పిల్లలు గర్భనిలు వధా చేయకుండా వాటిని సద్వినిగం చేసుకుంటే ఆరోగ్యం చాలా బాగుంటుందని వారు చెప్పారు. సర్పంచులు శివయ్య ఉపసర్పంచ్ దాగిరెడ్డి సప్న నరేందర్ రెడ్డి వార్డ్ మెంబర్ మురళీమోహన్ ,అనిత, ఆశ వర్కర్లు అరుణ్ జ్యోతి, లావణ్య అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

చెరుకుకు మద్దతు ధర ఏది?

- ఎకరాకు రూ.80 వేల పెట్టుబడి
- యాజమాన్యాలకే ప్రభుత్వం మద్దతు
- ఆందోళనలో అన్నదాతలు



నవతెలంగాణ-పుల్కల్

చెరుకు సాగు చేస్తున్న రైతులకు ప్రతి ఏటా చేదు అనుభవమే ఎదురవుతోంది. ఆరుగాలం కష్టపడి పండించిన చెరుకును సాగు చేస్తున్న రైతులకు అప్పులే మిగులుతున్నాయి. చెరుకు క్రషింగ్ ప్రారంభానికి ముందే మద్దతు ధర ప్రకటించాలని, చెరకు క్వింటాల్కు రూ.4 వేలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. క్రషింగ్ ప్రారంభించిన తర్వాత రైతులను చర్చలకు పిలిపించి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న చక్కెర శాఖ మంత్రుల సమక్షంలో సమావేశం నిర్వహించారు. రైతులకు మేలు చేస్తామని ప్రకటించారు. చెరుకు క్వింటాల్కు ధర ఎంత చెల్లించాలనే దానిపై యజమాన్యాలకు స్పష్టమైన హామీలు ఇవ్వలేకపోయారు. సమావేశం నిర్వహించిన మరుసటిరోజే ట్రైడెంట్ కర్మాగారం జీఎం మనోజ్ గోయల్ రూ.3,470 మద్దతు ధర చెల్లిస్తామని ప్రకటన విడుదల చేశారు. అది కేవలం రూ.3,470 మద్దతు ధర.. మరో రూ.200 పోస్టు హార్వెస్ట్ ఇన్సెంటివ్(ట్రాన్స్పోర్ట్ పర్సెంట్ టాక్స్ కలుపుకొని) కింద ఇస్తామని ఆ ప్రకటనలో స్పష్టంగా వివరించారు. అది తమ పరిశ్రమకు చెరుకు తరలించే వారికే ఇన్సెంటివ్ వర్తిస్తుందని తెలిపారు. దాన్ని రైతులు వ్యతిరేకిస్తున్నారు.

ఉమ్మడి పుల్కల్ మండలం మంజీర పరీవాహక ప్రాంతం కావడంతో ఒకప్పుడు చెరుకు సాగు విస్తీర్ణం ఈ మండలంలో అధికంగా ఉండేది. కాలక్రమేనా పెరిగిన పెట్టుబడి... తగ్గిన రాబడి కారణంగా ఆ విస్తీర్ణం చాలావరకు తగ్గింది. రైతులు బ్యాంకుల నుంచి పొందే ప్రోత్సాహం తగ్గింది. ఫలితంగా రైతులు రుణాల కోసం వడ్డీ వ్యాపారులపై ఆధార పడాల్సి వస్తోంది. గత సంవత్సరం పుల్కల్ మండలంలో 35 వేల హెక్టార్లలో చెరుకు పంట సాగు చేశారు. ప్రస్తుతం 15 వేల హెక్టార్లకు పడిపోయింది. సాధారణంగా ప్రతి ఏటా సాగు విస్తీర్ణం 35 వేల ఎకరాలకు పైగా ఉండేది. ఈ ఏడాది సరాసరి కన్నా 40 శాతం తగ్గింది. ఒక ఎకరాలో చెరుకు సాగు చేయడానికి ప్రస్తుత ధరల ప్రకారం ఎకరాకు రూ.85 వేల వరకు పెట్టుబడి పెట్టాల్సి వస్తుంది. దీనికి తోడు దిగుబడి నానాటికి తగ్గుతోంది. ప్రస్తుతం ఎకరాకు 30 నుంచి 35 టన్నుల వరకే దిగుబడి వస్తుంది. ప్రస్తుతం పరిశ్రమ యాజమాన్యం చెల్లిస్తామంటున్న రూ.3,470 ధర ప్రకారం పెట్టుబడి పోను రైతులకు కేవలం రూ.11 వేలు మాత్రమే ఆదాయం వస్తుంది. అది సొంత పెట్టుబడి అయితే.. వడ్డీకి తెచ్చి సాగు చేస్తే అందులో సగానికిపైగా వడ్డీలకే సరిపోతుంది. ఫలితంగా వ్యవసాయంపైనే ఆధారపడిన కుటుంబాలు నేడు బతకలేని స్థితికి చేరుతున్నాయి. మండలంలోని రైతులు సంగారెడ్డి మండలం పసల్వాదిలో గల గణపతి షుగర్ ఫ్యాక్టరీకి చెరుకు సరఫరాకు ఒప్పందం కుదుర్చుకున్నారు. పంట చేతికి రాగానే మెలిక పెడుతోంది. రవాణా చార్జీలు రైతులే భరించాలని షరతు విధిస్తోంది. దీంతో రైతులు ఆ మొత్తాన్ని భరించలేక సాగుపై విముకత చూపుతున్నారు. చెరుకు టన్నుకు కనీస మద్దతు ధర రూ.4 వేలు చెల్లిస్తేనే కొంత మెరుపు లాభం చేకూరుతుందని రైతులు పేర్కొంటున్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేసి రంగరాజన్ సిఫారసులను రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

మద్దతు ధర రూ.4 వేలు చెల్లించాలి



పెరిగిన పెట్టుబడులను దృష్టిలో పెట్టుకొని చెరుకుకు కనీస మద్దతు ధర రూ.4 వేలు చెల్లించాలి. ప్రభుత్వం యాజమాన్యాలతో కుమ్మక్కై తమను నట్టేట ముంచుతోంది. ఈ పరిస్థితిలో మార్పు రాకుంటే సాగు క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి.

– పెద్దగొల్ల విజయ్కుమార్, ముద్దాయిపేట రైతు

విద్యార్థులు నైపుణ్యంతో ఉద్యోగాలు సాధించాలి

– సహాయ కార్మికశాఖ అధికారి మహ్మద్ వికర్ బాబా



నవ తెలంగాణ-సిద్దిపేట

విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం ఎంతో అవసరమని, నైపుణ్యంతో ఉద్యోగాలు సాధించొచ్చని సహాయ కార్మిక అధికారి మహ్మద్ వికర్ బాబా అన్నారు. సెట్విన్, తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జిల్లా కార్మి కశాఖ ఆధ్వర్యంలో నమోదైన పిల్లలకు ఉచిత కెరీర్ గైడెన్స్, రెజ్యూమ్ తయారీపై కార్యశాల నిర్వహించారు. అనంతరం 175 మంది విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధి కోసం నైపుణ్యాభివద్ధికి 26 కోర్సుల్లో యాప్ ద్వారా ఉచిత ఆన్లైన్ శిక్షణ మరియు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తుందని అన్నారు. ఉచిత ఆన్లైన్ శిక్షణకు సెట్విన్ , తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ వారితో కలిసి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వారి సహాయ సహకారంతో, కెరీర్ మార్గదర్శకత్వం ఆధ్వర్యంలో ఈ రోజు కెరీర్ గైడెన్స్, రెజ్యూమ్ ప్రిపరేషన్ వర్క్ షాప్ నిర్వహించమని తెలిపారు. ఇలాంటి అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెట్విన్ ఆన్ లైన్ ప్రాజెక్టు డైరెక్టర్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డె ఓబన్న జయంతి



నవ తెలంగాణ-సిద్దిపేట

స్వాతంత్ర్య సమర యోధులు వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా బుధవారం ఆయన చిత్రపటానికి తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించినట్లు జిల్లా అధ్యక్షుడు కుంచం శేఖర్ తెలిపారు. బుధవారం ముస్తాబాద్ చౌరస్తా వద్ద ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ ఈస్టిండియ కంపెనీ కొత్తగా ప్రవేశ పెట్టిన రైత్వారి పద్ధతి ద్వారా పండిన పంట కంటే అధిక శిస్తు వసూలు చేస్తు, పన్నులు కట్టలేని ప్రజల దన మాన ప్రాణాలను హరించే వారనీ, ఇటువంటి దారుణ సమయం లో ఓబన్న నర్సింహా రెడ్డికి కుడి బుజం లా ఉంటు , చిన్న, సన్నకారు రైతులకు అండగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బోదాస్ యాదగిరి, జిల్లా నాయకులు దండ్ల ప్రవీణ్, దండ్ల శేఖర్ , కుంచం రవి ,గోపాల్, కనకరాజు, కనకయ్య శ్రీనివాస్, ఎల్లం, మల్లేశం, నాగరాజు ,శ్రీనివాస్, వల్లేపు పవన్, కుచం ఎల్లయ్య ఇరగదిండ్ల తిరుపతి , బోదాస్ కనకరాజు, అలకుంట కుమార్, బోదాస్ డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- తెలంగాణ రాష్ట్ర రోడ్డు ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్ వీరయ్య



నవతెలంగాణ-మెదక్డెస్క్

రవాణా రంగంలో పని చేస్తున్న డ్రైవర్లు, ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ సంస్థను రక్షించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రోడ్ ట్రాన్స్పోర్ట్ ఫెడరేషన్(సీఐటీయూ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్ర ఈ నెల 3న ఖమ్మంలో ప్రారంభమై బుధవారం గజ్వేల్కు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రజ్ఞాపూర్ చౌరస్తా, గజ్వేల్ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మోటార్ వెహికల్ చట్టం 2019 రవాణా రంగ కార్మికులకు, లారీ, కారు డీసీఎం గూడ్స్ వాహనాల యజమానులకు గుదిబండగా మారిందని, దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగిన లక్షల రూపాయల ఖర్చు జరుగుతుందని, కోర్టుల చుట్టు తిరగడం జరుగుతుందని ,ఈ చట్టం ద్వారా అత్యధికం గా పన్నులు వేయడంతో పాటు డ్రైవర్ల లైసెన్సు రద్దు చేసే విధంగా అనేక సెక్షన్లు జోడించడం జరిగిందని అన్నారు. రవాణా రంగ కార్మికులకు అడ్డాలు ఏర్పాటు చేయాలని హైవే రోడ్లపై స్పీడ్ బ్రేకర్ తగ్గించాలని వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు .ఆర్టీసీని సంరక్షించడం ద్వారా ప్రజలకు భారం తగ్గుతుందని కాపాడాలని డిమాండ్ చేశారు రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ బీమా పెన్షన్ అమలు చేయాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని అన్నారు ప్రమాదంలో చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు జాతాలో సీ ఐ టీ యూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, రవి, జిల్లా నాయకులు వేణుగోపాల్, సాదక్, సంజీవరెడ్డి కరుణాకర్, చంద్రశేఖర్ రెడ్డి, రాజు, నర్సింలు, నరేందర్ జహంగీర్, అహ్మద్ కుతుబుద్దీన్, గిరిధర్ రావు, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన



నవ తెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధి లోని తిరుమలపూర్ గ్రామంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం జడ్పీటీసీ, ఎంపీటీసీ నిధులు రూ.9.20 లక్షలతో ఎస్సీ, బీసీ కాలనీలలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో జెడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు రహీముద్దీన్,లు మాట్లాడుతూ గ్రామాభివద్ధి దేహంగా తెలంగాణ సర్కార్ పనిచేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతులు పంటలు పండించేందుకు మిషన్ కాకతీయ , సాగునీటి కోసం మిషన్ భగీరథ పేద ఆడపిల్లల పెళ్లి కోసం కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ తదితర కార్యక్రమాలు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. సర్పంచ్ గడ్డమీది భాగ్య ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పడకండి శ్రీనివాస్ గుప్తా , బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు తిమ్మకపల్లి ఇప్ప దయాకర్, ఏఎంసీ డైరెక్టర్ సత్యనారాయణ, నాగరాజు, మాజీ సర్పంచ్ బండారు రాజయ్య, యాదవ రెడ్డి, మాజీ ఎంపిటిసి పడాల రాములు, స్కూల్ చైర్మన్లు మల్లేశం, నాగరాజు వార్డ్ సభ్యులు బొప్ప లక్ష్మీ, నర్సింలు, కన్నా రెడ్డి, బోటుక సత్తయ్య, ఉప్పరపల్లి రాజు,స్వామి, నర్సింలు, నరేష్ , ఫీల్డ్ అసిస్టెంట్ యాకటి రవీందర్, సాయిలు, సత్తయ్య, పటాన్ మస్తాన్, లక్ష్మీ నరసయ్య, రమేష్, మల్లయ్య, నాగయ్య ,సపాయి కార్మికుడు అంజి, కనకవ్వ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY

I.A.NO. 792 OF 2021
IN
O.S. NO. 1366 OF 2021

Between:
Chakinal Shayam Kumar
...Petitioner/Plaintiff

AND

Mohammed Dawood Pasha & others
...Respondents/Defendants


To,
2.Marripally Kondala Rao S/o.Marripally Krishna Murthy, Aged about 70 years, Occ : Business, R/o. H.No.143/B, BHEL Township, Ramchandrapuram Mandal, Sangareddy Dist.
3. M/s. Pardha Real Estates Pvt. Ltd.Rep. by its Managing Director, CH. Prasada Rao S/o. Sri Abbi Shetty,Aged about 59 years, Occ: Business, R/o. H.No. 2-2-1075/A/2, Bagh Amberpet, Hyderabad, Telangana state

NOTICE

Take notice that our client Sri. Chakinal Shyam Kumar filed a suit for Declaration Of Title, Consequential Injunction and To Declare the Regd. Sale Deed Doct. No. 16698 of 2019 and 39650 of 2019 as Null, Void and Invalid in respect of suit schedule property and also filed Above I.A for Injunction against the respondents before the Hon'ble I ADDL. JUNIOR Civil Judge, At: Sangareddy. The above case is posted on 19-01-2023 for your appearance. On that day you may appear before Hon'ble I ADDL. JUNIOR Civil Judge, At: Sangareddy by 10.30 A.M. either in person or through advocate failing which the case will be decided in your absence.

// BY ORDER OF THE COURT//
J. Ram Reddy,
M. Vinod Kumar.
Advocates
Sangareddy District
Mobile: 9951605555

నవతెలంగాణ 2
సంగారెడ్డి
గురువారం 12 జనవరి 2023



పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కల్హేర్



సిర్గాపూర్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం 2023 నూతన క్యాలెండర్‌ను జెడ్పీటీసీ రాఘవరెడ్డి బుధవారం ఆవిష్క రించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లా డారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక పద్మశా లీలకు ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం పద్మశాలీలకు అన్ని విధాలు గా ప్రత్యేకమైన నిధులు కేటాయిస్తూ ప్రత్యేక భవనాలు కట్టిస్తున్న దన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల అధ్యక్షులు బాలిశెట్టి, గ్రామ పద్మశాలి అధ్యక్షులు జగన్మోహన్, గ్రామ పద్మశాలి కోశాధికారి రాజకుమార్, నారాయణ, దశరథ్, భూమయ్య, అంబదాస్,దుర్గయ్య,కృష్ణ విట్టల్, అంబ దాస్, రాజు, సుధాకర్. వెంకటరమణ, అంబవ్వ పద్మశాలి సంఘం నాయకులు యువకులు, గ్రామ పెద్దలు, సిర్గాపూర్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు రమేష్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి

నవతెలంగాణ-న్యాల్‌కల్



ఎన్నో ఏండ్లుగా సమస్యలకు నిలయంగా మారిన హుసెల్లి గ్రామాన్ని నేడు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని.. గ్రామస్తుల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ సుధారాణి వెంకట్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు బుధవారం గ్రామంలో జరుగతున్న పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ.. హూసె ల్లిలో మురికి కాలువలు లేక ప్రజలు ఇబ్బంది పడే వారిని.. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. వైద్యారోగ్య, ఆర్థిక మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. సీసీరోడ్లు, బీసీ కమిటీ హాల్ పనులు చకాచకా సాగుతున్నాయన్నారు. జెడ్పి చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి సహకారంతో రూ.5 లక్షల నిధులతో మురికి కాలువలు, డ్రైనేజీ పనులు జరుగుతున్నాయన్నా రు. గ్రామానికి నిధులు చేసిన జెడ్పీ చైర్‌పర్సన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఎంసీహెచ్ఎస్ భవనం ప్రారంభమెప్పుడో?

- ఆరునెలల్లో పూర్తి చేస్తామన్న మంత్రి..
- మూడు నెలలు దాటినా.. ఓ గుంత కూడా తవ్వని వైనం
- విద్యుత్ వైర్ల తొలగింపు సాకుతో మూడునెలలుగా నిలిచిన పనులు

నవతెలంగాణ-జహీరాబాద్

గతేడాది సెప్టెంబర్ 24న వైద్యా, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఎంసీహెచ్ఎస్ భవన నిర్మాణానికి రూ.7.50కోట్ల నిధులతో శంకు స్థాపన చేశారు. నాటి బహిరంగ సభలో ఆరు నెలల్లో భవనం పనులు పూర్తిచేసి వైద్య సేవలను ప్రారంభిస్తామని మంత్రి ప్రకటించారు. అయితే మూడున్నర నెలలు గడిచిపోయినప్పటికీ నేటికీ కనీసం ఒక గుంత కూడా అక్కడ తవ్వకపోవడంతో స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే గతంలో కూడా జహీరాబాద్ పట్టణానికి ఎంసీహెచ్ఎస్ భవనంతో పాటు బ్లడ్ బ్యాంకును టీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది. అయితే అప్పుడు నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఉప ఎన్నికల రావడంతో.. ఇక్కడి ఎంసీహెచ్ఎస్ భవనం, బ్లడ్ బ్యాంకును నారాయణఖేడ్‌కు తరలించారని పెద్ద ఎత్తున్న విమర్శలు వెల్లువెత్తాయి. ప్రస్తుతం స్వయంగా మంత్రి శంకు స్థాపన చేసినప్పటికీ.. పనులు ముందుకు సాగకపోవడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న జహీరాబాద్ పట్టణంలోని కమ్యూనిటీ వైద్యశాలకు ఉమ్మడి జిల్లాలోనే ఎక్కువమంది రోగులు రోజువారీగా వివిధ చికిత్స నిమిత్తం వస్తారు. నేటికీ ఉమ్మడి జిల్లాలో జహీరాబాద్ కమ్యూనిటీ వైద్యశాలలోనే ప్రసవాలు, సిజేరియన్ల ఎక్కువగా జరుగుతున్నాయని.. ఇటీవలే మంత్రి ప్రకటించిన విషయం తెలిసిందే. ఎంసిహెచ్ఎస్ శంకుస్థాపనలో సదరు సిబ్బందిని సన్మానించారు.. భవన నిర్మాణానికి మరిన్ని నిధులు కూడా కేటాయిస్తామన్నారు. జహీరాబాద్ ఎంసిహెచ్‌లో విధులు నిర్వహించేందుకు 40 మంది డాక్టర్లతో పాటు మిగతా సిబ్బందిని కూడా నియమిం చినట్టు ప్రకటించారు. ఇంత ప్రతిష్టాత్మకంగా చేపట్టినా పన ులు ముందుకు సాగకపోవడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

> జహీరాబాద్ పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా శంకుస్థాపన చేసిన ఎంసీహెచ్ఎస్ భవనం పనులు ఏమాత్రం ముందుకు సాగడం లేదు. మంత్రి శంకుస్థాపన చేసిన అనంతరం.. అక్కడ కనీసం ఓ చిన్న గుంత కూడా తవ్వలేదంటే పనులు ఎంతగొప్పగా సాగు తున్నాయో అర్థం చేసుకోవచ్చు. శంకుస్థాపన సమయం లో మంత్రి హరీశ్‌రావు ఆరునెలల్లో నిర్మాణం పూర్తి చేస్తామ న్నారు. కానీ మూడున్నర నెలలు గడిచినా ఇసుమంత పనికూడా జరగకపోవడం గమనార్హం.

విద్యుత్ వైర్ల తొలగింపు సాకుతో...

నూతన భవన నిర్మాణం ప్రాంతం నుండి విద్యుత్ వైర్ల సరఫరా ఉన్నదని.. అయితే వాటిని తొలగించాలని పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదన్న సాకుతో పనులు నిలిపివేశారు. విద్యుత్ స్తంభాలు తొలగించాలంటే రూ.10 లక్షల షిఫ్టింగ్ చార్జెస్ డీడీ రూపంలో చెల్లించాలని స్థానిక విద్యుత్ శాఖ డీఈ షరతులు విధించారు. అయితే ఈ విషయంలో జిల్లా కలెక్టర్ కల్పించుకుని భవన నిర్మాణ కాంట్రాక్టర్ నుంచి రూ.10 లక్షల డిడిని సైతం చెల్లించి 20 రోజులవుతుంది. అయినప్పటికీ విద్యుత్ అధికారులు టెండర్లు పిలుస్తామని చెప్పి.. నేడు, రేపు అంటూ కాలయాపన చేస్తున్నారని వైద్య విధాన పరిషత్ అధికారులు తెలిపారు.



వేలాడుతున్న విద్యుత్ వైర్లు..



విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంగానే పనుల్లో జాప్యం..

- డా.శేషు, సూపరింటెండెంట్ వివరణ

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే పనులు ప్రారంభించలేకపోతున్నాం. విద్యుత్ స్తంభాల తొలగింపునకు షిఫ్టింగ్ చార్జెస్ రూ.10లక్షలు చెల్లించాలని ఆదేశిస్తే.. ఆ డబ్బులను కూడా చెల్లించాం.

28న టెండర్ పిలిచాం..

- లక్ష్మణరావు, విద్యుత్ డీఈ

ఈనెల 28వ తేదీన టెండర్ పిలిచాం. టెండర్ ప్రక్రియ పూర్తయిన అనంతరం కాంట్రాక్టర్‌తో అగ్రిమెంట్ చేసుకుని వాటిని తొలగిస్తాం.



అంగన్వాడి టీచర్ల ఎన్‌హెచ్‌టీఎస్‌ను రద్దు చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్

అంగన్వాడీలకు ఇబ్బందిగా మారిన ఎన్‌హెచ్‌టీఎస్‌ను తక్షణమే రద్దు చేయాలని ప్రాజెక్టు అధ్యక్షురాలు శోభ డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం సీడీపీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శోభ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఒక యాప్, రాష్ట్ర ప్రభుత్వం ఒక యాప్ తెచ్చి ఒకే పనిని ఆన్లైన్, ఆఫ్‌లైన్‌లో చేయమనటం సరైన పద్ధతి కాదన్నారు. ఆన్లైన్‌లో సైట్ రాక పెద్ద ఎతున అంగన్వాడీ టీచర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేవలం ఆఫ్ లైన్ లోనే రికార్డులు ఉండేలా చూడాలన్నారు. ఎన్‌హెచ్‌టిఎస్ యాప్ ద్వారా రికార్డ్ పంపాలనే విధానాన్ని ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు షాహీదా బేగం,అనురాధ తదితరులు ఉన్నారు.



దేవిదాస్‌రావును పరామర్శించిన సంజీవరెడ్డి

నవతెలగాణ-మనూర్

నాగిలిగిద్ద మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవిదాస్ రావు పటేల్ ఇంటికి బుధవారం టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల సంజీవరెడ్డి వెళ్లి యోగక్షేమాలను తెల్సుకున్నారు. ధైర్యంగా ఉండాలని భరోసా నిచ్చారు. గుండెరావ్ పాటిల్, అనిల్ పాటిల్, సర్పంచ్‌లు, పీఏసీఎస్ చైర్మెన్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ పుందులల్, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నూతన ఎంపీడీఓకు సన్మానం

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలో నూతన ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన వెంకట్ రెడ్డిని బుధవారం మండల సర్పంచుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల అభి వృద్ధికి ఎంపీడీవో సహకరించాలని సర్పంచులు కోరారు. ఎంపీపీ అంజమ్మ, జెడ్పిటిసి స్వప్న భాస్కర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు గౌసోదిన్, సర్పంచుల ఫోరం వైస్ ప్రెసిడెంట్ మెటల్ కుంట పీటర్ రాజు, మామిడిగి చంద్రన్న, సుధారాణి వెంకట్ ఒడ్డి, కుతుబుద్దీన్, లక్ష్మి, మారుతి, మండల నాయకులు నరసింహారెడ్డి, శివ స్వా మి, చంద్రశేఖర్ రెడ్డి, రుక్మాపూర్ నర్సింహారెడ్డి, ఎంపిడిఓ సిబ్బంది బాబు పాల్గొన్నారు.



మునిపల్లి ఎంపీడీఓగా అంజనీదేవీ

నవతెలంగాణ-మునిపల్లి

మునిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి(ఎంపీడీఓ)గా అంజనీదేవి పదవి బాధ్యతలు చేపట్టారు. ఆమె గతంలో కూడా మునిపల్లి మండలంలో గ్రామ అభివృద్ధి అధికారిగా, మండల పంచాయతి అధికారిగా పని చేశారు. ఈ సందర్భంగా మునిపల్లి మండల పరిషత్ అధ్యక్షు రాలు శైలజ ఉపాధ్యక్షులు కంరోద్దీన్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శశికుమార్, నాయకులు శివశంకర్, ఆనందరావు, నగేష్, రామకృష్ణ, మల్లేశం, శివకుమార్, శ్యామ్ రావు, దితరులు ఆమెకు పుష్ప గుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అంజనిదేవి మాట్లాడుతూ గతంలో మండలంలో వివిధ హెూదాల్లో దీర్ఘకాలికంగా పని చేసిన ఉన్నందున మండలాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానన్నారు.



విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్

నేటి సమాజంలో విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని హలో కిడ్స్ చెర్రీ వ్యాలీ స్కూల్ ప్రిన్సిపాల్ హిమబిందు అన్నారు. బుధవారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి విల్లాస్‌లోని పాఠశాలలో సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ హిమబిందు మాట్లాడుతూ.. ఈ రోజు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మా పాఠశాల లో చిన్నారులు,వారి తల్లిదండ్రులు ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన వారికి మొదటి మరియు రెండవ బహుమతులను అందించి వారిని ప్రోత్సహించారు.

బంగారు తెలంగాణ ఏమైంది?

నవతెలంగాణ-పుల్కల్



రాష్ట్రం ఏర్పడితే బంగారు తెలంగాణ చేస్తామన్న కేసీఆర్ మాటలు ఏమయ్యాయి అని కాంగ్రెస్ పార్టీ చౌటకూర్ మండల అధ్యక్షులు నత్తి దశరథ్ ప్రశ్నించారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడితే మొదటి ముఖ్యమంత్రి దళితుడిని చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేని కేసీఆర్.. బీఆర్ఎస్‌తో దేశాభివృద్ధి చేస్తామనడం హాస్యాస్పదంగా ఉన్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాలంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమన్నారు.

ఎంపీ ల్యాడ్స్ పనులను నెలలోగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన పనులను నెలలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శరత్ సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రాజార్షితో కలిసి 16వ లోక్ సభ పార్లమెంట్ సభ్యుల స్థానిక ప్రాంత అభివృద్ధి పథకం నిధుల వినియోగం, పూర్తయిన పనులు, యూసిల సమర్పణ తదితర అంశాలపై సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఎంపీ ల్యాడ్స్ నిధులలో పనులు మంజూరు చేసినప్పటికీ, పనుల పురోగతి లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.పూర్త యిన పనులకు సంబంధించి ఖర్చు వివరాల నివేదికను అందించాలన్నారు. మంజూరైన పనులన్ని పూర్తి కావాలని స్పష్టం చేశారు. పనులను వేగవంతం చేయాలని, ఒక నెలలో గా ఎంపీ నిధులతో చేపట్టిన పనులు పూర్తి కావాలన్నారు. యూసీలు (యుటిలైజేషన్ సర్టిఫికేట్) సబ్మిట్ చేయాలని సూచించారు. అదేవిధంగా పనులకు సంబంధించి రికన్ సిలేషన్ చేసుకోవాలని సీపీఓకు సూచించారు. సీపీఓ మనోహర్, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నారాయణఖేడ్

అక్లై తాండా పంచాయతీ పరిధిలోని గైరన్ తాండాలో రూ.5 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హల్‌ను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. గత పాలకుల హయాంలో లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం మంచి అభివృద్ధి జరుగుతున్నదన్నారు. గత నెలలో వచ్చిన రోడ్ల నిర్మాణ మంజూరీలో 98శాతం తాండాలకు రోడ్లు పూర్తి చేసుకున్నామన్నారు. 4 ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు సైతం ప్రారంభించామన్నారు. 54 తండాలను పంచాయతీలుగా చేసుకున్నామన్నారు. అనంతరం తాండాలో ఇటీవలే మృతి చెందినపెమ్లి బాయి కుటుంబీకులను ఎమ్మెల్యే కలిసి పరామర్శించారు. అటు పిమ్మట నాగపూర్ తండలో జాదవ్ రమేష్ కుటుంబీకులను పరామర్శించి.. పిల్లల చదువులకు తాను చేయూతను ఇస్తానని హామీ ఇచ్చారు.



జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎంపీటీసీ సునీత రాజు,సర్పంచ్ నెహ్రూ, పుండ్లిక్, వార్డ్ సభ్యులు రాధ బాయి,పార్టీ నాయకులు, భీమా నాయక్, రంజ నాయక్, దుమ్య నాయక్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అంతరిస్తున్న కళలను నిలిపిన సంస్కృతి

నవతెలంగాణ-పటాన్‌చెరు

అంతరించిపోతున్న భారతీయ కళల వేడుకలను 'సంస్కృతి' పేరిట గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్హెఎస్) విద్యార్థులు నిర్వహించారు. తమ విద్యా సంస్థలోని విద్యార్థులు, అధ్యాపకులలో నిబిడీకృతంగా ఉన్న కళాకారులను కళ, కవిత్వం వంటి పోటీల నిర్వహణ ద్వారా వెలికి తీశారు. అంతేగాక, భారతీయ కళల స్థితిపై అభిప్రాయాలను తెలియజే యడానికి యువతకు వక్తృత్వం పోటీలను నిర్వహించారు. ' పొట్టి సినిమా' (షార్ట్ ఫిల్మ్) పేరిట నిర్వహించిన పోటీకి ఔత్సాహికులను ఆహ్వానించగా, దాదాపు 43 మంది భారీ భాగస్వామ్యంతో విశేష ఆదరణ లభించింది. కళల పట్ల యువతరానికి ఉన్న ఉత్సుకత, అభిరుచిలకు తార్కాణంగా నిలిచింది. హిట్వర్స్ సృష్టికర్త డాక్టర్ శైలేష్ కొలను, ప్రముఖ టాలీవుడ్ నటి శ్రీవిద్యా మహర్షి, పాత్రికేయురాలు ప్రేమమాలిని, గాయని లాలసలను సంస్కృతి వేదికపై సత్కరించారు. మొత్తంగా ఈ వేడుక శాస్త్రీయ ప్రదర్శనలు, అనుకరించలేని అద్భుతకమైన కళలకు వేదికగా నిలిచింది. మనదేశంలోని చేనేత కళాకారులకు మద్దతునిస్తూ విద్యార్థులు చేనేత దుస్తులు ధరించి ఈ వేడుకలలో పాల్గొనడం విశేషం.



సిద్ధి వినాయక ఆలయాన్ని దర్శించుకున్న చంద్రశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్

న్యాల్కల్ మండలంలోని రేజింతల్ సిద్ధివినాయక ఆలయంలో అంగారక చతుర్థి సందర్భంగా డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ పాడి పంటలతో.. సంతోషంగా ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్టుతెలిపారు. మాజీ ఎంపీటీసీ పండరెడ్డి, ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు శ్రీనివా స్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.



మెరుగైన సేవలందించేందుకే సుహాం ఆసుపత్రి



నవతెలంగాణ-జహీరాబాద్:

జహీరాబాద్ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకే సుహం ఆసుపత్రిని ఏర్పాటు చేసినట్టు మహీంద్రా అండ్ మహీంద్రా సేఫ్టీ సీఎస్ఆర్ డిప్యూటీ మేనేజర్ మనీష్ అన్నారు. బుధవారం మహీంద్రా పరిశ్రమ సౌజన్యంతో జహీరాబాద్ పట్టణంలో ఈ ఆసుపత్రిని వైద్యులు డాక్టర్ ఎస్.చంద్రశేఖర్, మహీంద్రా పరిశ్రమ ఫైర్ సేఫ్టీ, సీఎస్ఆర్ డిప్యూటీ మేనేజర్ అనిష్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఆసుపత్రిలో పేదలకు అతితక్కువ ఫీజులతో హెల్త్ చెకప్, టెస్టులు, ఈసీజీ చేస్తాం న్నారు. మహీంద్రా సౌజన్యంతో ఆసుపత్రి నిర్వహించన న్నారు. సభ్యత్వం పొందిన వారికి చాలా సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ఉచిత వైద్య సంప్రదింపు, ఔట్ పేషెంట్స్ కు మందులతో 12శాతం రాయితీ, రక్త, చక్కర, కఫమ్, మూత్రం, ఈసీజీ పరీక్షలకు 50శాతం డిస్కౌంట్ ప్రకటించారు. సభ్యత్వం పొందిన వారికి ఫీజు ఉచితం కాగా, కార్డు లేని వారికి 100 రూపాయలు ఫీజు ఉంటుందని ప్రకటించారు. ఆసుపత్రిలో డాక్టర్ మాధవి అందుబాటులో ఉంటారన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆసుపత్రి ఇంఛార్జి జితేందర్, డాక్టర్ లు నాగజ్యోతి, మాధవి, ఏఎన్ఎం నిర్మల, ఫార్మాసిస్ట్ రమా, ల్యాబ్ టెక్నీషియన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-ఝరాసంగం

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నేడు(గురువారం) జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు 105 కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్టు స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలన్నారు.

కంటివెలుగుపై అవగాహనా కార్యక్రమాలు













> ఈనెల18 నుంచి ప్రారంభంకానున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంపై మండలాల వారీగా ప్రజా ప్రతినిధులు, అధికారులు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 100 రోజుల పాటు సాగే ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు చేసు కోవాలని.. క్షేత్ర స్థాయి అధికారులకు, ప్రజాప్రతిని ధులకు సూచిస్తున్నారు. ఈ కార్యక్రమం పట్ల నిర్లక్ష్యం చేస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు.
>
> **18 నుంచి రెండో విడత కంటివెలుగు కార్యక్రమం..**

నవతెలగాణ-మనూర్

మండలకేంద్రమైన మనూర్ రైతు వేదికలో బుధవారం ఏర్పాటు చేసినా కంటివెలుగు అవగాహనా కార్యక్రమంలో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2018 సంవత్సరంలో చేపట్టిన విధంగానే రెండో విడత కార్యక్రమాన్ని సైతం గ్రామగ్రామాన నిర్వహిస్తామన్నారు. గతంలో తలెత్తిన సమస్యలను ఈసారి పునరావృతం కాకుండా తగు చర్యలు చేపడతున్నామన్నారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచ్‌లు, సెక్రటరీలను ఆదేశించారు. అనంతరం గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అన్ని గ్రామాల సర్పంచ్‌లతో చర్చించారు. మండలంలోని గ్రామాలకు రూ.1.60 కోట్లు సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ కొంగరి జయశ్రీ మోహన్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు విట్టల్ రావు, ఎంపీటీసీ రాజ శేఖర్ రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు సలీం పటేల్,వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పంచాయతీ రాజ్ మరి యు మండల అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


అమీన్‌పూర్ : అమీన్‌పూర్ పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి అధ్యక్షతన కమిషనర్ సుజాత కంటివెలుగు కార్యక్రమ సన్నహాక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. ఈనెల18నుంచి ప్రతీవార్డులో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. 100 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో 18 ఏండ్లు పైబడిన వారందరికీ ఉచితంగా కంటి పరీక్షలు చేసి సమస్యలు ఉన్న వారికి ఉచితంగా కళ్ళజోడు పంపిణీ చేస్తారన్నారు. కాబట్టి అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ నందారం నరసింహా గౌడ్, మెడికల్ ఆఫీసర్ దీప్తి, పోగ్రామ్ ఆఫీసర్ మనోహర్‌రెడ్డి, పలువురు వార్డు కౌన్సిలర్లు, వార్డ్ ఆఫీసర్లు మెప్మా సిబ్బందిలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : కంటి చూపు సరిగ్గా లేని వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఈనెల 18 నుంచి ప్రారంభిస్తున్నదని.. ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, ఎంపీపీ అంజమ్మ సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఆసుపత్రి డాక్టర్లు, తదితరులకు బుధవారం కంటి వెలుగు కార్యక్రమంపై ప్రత్యేక అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాగా ఈ సమావేశానికి కొన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యదర్శులు హాజరు కాకపోవడంపై ఎంపీడీవో వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ గౌసోద్దిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని అన్నారు. మొదటగా ప్రారంభ కానున్న కంటి వెలుగు కేంద్రాల్లో విద్యుత్, టెంట్లు ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు. మిర్జాపూర్ (బి) ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో రుక్మాపూర్‌లో, న్యాల్‌కల్ ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో ముంగి, న్యాలకల్ గ్రామాల్లో ఈ నెల 18నుంచి ఈ ప్రోగ్రాం ప్రారంభం అవుతుంది. రోజుకు 300మందికి తగ్గకుండా పరీక్షలు చేస్తుంటారు. ఎంపీఓ సురేష్, మండల సర్పంచ్ల ఫోరం వైస్ ప్రెసిడెంట్ పీటర్, మామిడిగి చంద్రన్న, హుసేల్లి సుధారాణి వెంకట్ రెడ్డి, శివ శంకరయ్య స్వామి, కుతుబుద్దీన్, లక్ష్మి, జ్ఞానేశ్వర్ పాటిల్, నాయకులు ముంగి నరసింహారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శివ స్వామి, నర్సింహారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాల యంలో కంటి వెలుగు కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో కంటి వెలుగు పకడ్బందీగా నిర్వహించాలని ప్రజాప్రతినిధులకు అధికారులకు సూచించారు. కమిషనర్ రవిబాబు, కౌన్సిలర్లు దుర్గేష్, భవాని, కో ఆప్షన్ మెంబర్లు శోభారాణి, ఒనిసా బేగం పాల్గొన్నారు.

కోహిర్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జెడ్పీటీసీ రాందాస్ కోరారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో జయప్రదం చేయాలన్నారు. ఎంపీపీ మాధవి, ఎంపీడీవో సుజాత నాయక్, ఇన్చార్జి ఎంపిఓ విజయ్ కుమార్, వైద్యులు నవీన్ కుమార్, మంజు రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కల్హేర్ : కృష్టాపూర్ గ్రామంలో వార్డు మెంబర్లు, ఆశా వర్కర్లు , వైద్య సిబ్బంది ఏఎన్ఎం పంచాయతీ సెక్రటరీలతో గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పై సర్పంచ్ కృష్టారెడ్డి అవగాహనా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ అందత్వ నివారణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. వార్డు మెంబర్లు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు ప్రతీ ఒక్కరు చొరవ తీసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. మాజీ సర్పంచ్ భూమిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ రజాక్, పీఏసీఎస్ సెక్రటరీ భాస్కర్, ఏఎన్ఎం లలిత, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, కారోబరి రాములు తదితరులు పాల్గొన్నారు.



చిలిపిఛెడ్ పోలీస్ స్టేషన్‌కు స్థల సేకరణ

నవతెలంగాణ-చిలిపిఛెడ్



చిలిపిఛెడ్ మండల పోలీస్ స్టేషన్ కోసం బుధవారం ఎస్పీ రోహిణి ప్రియదర్శిని స్థల పరిశీలన చేశారు. సర్వేయర్ రవి ప్రసాద్‌తో 2 ఎకరాల స్థలం సరిపోతుందని తెలిపారు. శీలంపల్లి గేటు వద్ద సర్వే నెంబర్ 384, 385, 381లో, చండూర్ సర్వే నెంబర్ 2లో స్థలాన్ని పరిశీలించారు.. అనంతరం చిలిపిచేడ్ గ్రామానికి చెందిన కొలను కిష్టారెడ్డి సర్వే నెంబర్ 172లో ఒక్క ఎకరం భూమిని మండలానికి ఇస్తానని మాట ఇవ్వడంతో ఆ భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై మహమ్మద్ గౌస్, సిబ్బంది, మండల నాయకులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఫ్ మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిలిపిచేడ్



రంగారెడ్డిలో జరగనున్న టీఎస్‌యూటీఫ్ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఫ్ మండలాధ్యక్షులు గంగాధర్‌రావు, కార్యదర్శి సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం చండూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన విద్యా విధానం పై చర్చ లు, సాంకేతిక విద్య ఉపాధి అవకాశాలు, నైతిక విద్య, విలువలు, ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతలు,సైన్స్ ఆవిష్కరణ లు మొదలైన అంశాలపై సభలో చర్చిస్తారన్నారు. నూతన పెన్షన్ స్కీమ్‌ను రద్దు చేయాలని, నూతన పీఆర్సీ కమిటీ వేయాలని, నగదు రహిత వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని, సబ్ ట్రెజరీ లోని పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, పదోన్నతులు బదిలీలకు మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. కోశాధికారి మోహన్, జిల్లా కార్యనిర్వాహక సభ్యులు శ్యాం సుందర్, ఉపాధ్యాయులు వసంత, ఉషారాణి, చందర్, తదితరులు ఉన్నారు.

లింగ వివక్ష నిర్మూలనకు కృషి చేద్దాం

నవతెలంగాణ-చిలిపీఛెడ్



ఆడ, మగ పుట్టుక సృష్టి ధర్మమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునీతా లక్ష్మారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. చిలిపీఛెడ్ మండల కేంద్రంలో బుధవారం షీ టీం ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాల్య వివాహాలు, మహిళల భద్రత, వరకట్న వేధింపులు, లింగ వివక్ష పై అవగాహన కల్పించారు. లింగ వివక్ష లేని సమాజం నిర్మించాలని సునీత లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఆడపిల్లల విక్రయాలు బాల్య వివాహాలు జరగకుండా ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అనంతరం స్థానిక కస్తూరిబా గాంధీ పాఠశాలలో రికార్డులు తనిఖీ చేశారు బాలికలకు అందుతున్న ఆహారాన్ని పరిశీలించారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.అనంతరం విద్యార్థులతో పాటు కూర్చొని భోజనం చేశారు. గ్రంథాలయ చైర్మెన్ చంద్రాగౌడ్, సీడీపీఓ హేమ భార్గవి,ఎంపీడీఓ శశిప్రభ, ఎంపీపీ వినోద, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షురాలు లక్ష్మీ దుర్గారెడ్డి, సర్పంచ్ లు అశోక్ గౌడ్, యాదగిరి, సొసైటీ చైర్మెన్ ధర్మారెడ్డి, వైస్ చైర్మెన్ రామచంద్రా రెడ్డి, నాయకులు మధుసూదన్ రెడ్డి, ఎంసీ విట్టల్, లక్ష్మణ్, ముకుంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అన్నారం తాత్కాలిక సర్పంచ్‌గా మురళి ప్రమాణస్వీకారం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం గ్రామపంచాయతీ తాత్కాలిక సర్పంచ్‌గా మేడిపల్లి మురళి బుధవారం ఎంపీడీవో చంద్రశేఖర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ.. గ్రామంలో మరుగున పడిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి గ్రామ పూర్వ అభివృద్ధికి పాటుపడతానన్నారు. నేటి నుంచి వార్డు సభ్యులు సంఘం శేఖర్ గౌడ్, ఎంపీడీవో చంద్రశేఖర్‌లకు చెక్ పవర్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ దయాకర్ రావు, ఎంపీటీసీలు మద్ది మల్లమ్మ, బేగరి లక్ష్మి, వార్డు సభ్యులు రొయ్యపల్లి మంగమ్మ, దేశబోయిన లక్ష్మణ్, గడ్డం విమల, పలనాటి మమత, బేగరీ నరహరి, బైండ్ల పద్మ, దర్గ శ్రీనివాస్, లతా దేవి, శాంత, నీనాగోస్వామి, వెంకటరమణి, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్, గ్రామస్తులు మద్ది వీరారెడ్డి, జయశంకర్ గౌడ్, మద్ది ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల కోసం పీఠాధిపతులకు ఆహ్వానం



నవతెలంగాణ-చేగుంట

మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో జరిగే వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలకు, గజస్తంభ ప్రతిష్టాపనకు విచ్చేయాలని.. విశాఖ పీఠాధిపతి, శారదా పీఠాధిపతి శ్రీ స్వరూపానంద్ర స్వామిని, వెంకటేశ్వర ఆలయ ధర్మకర్త గోల్కొండ కిషన్ రావు దేశముక్ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ బ్రహ్మోత్సవాలకు మండలంలోని చుట్టు పక్కల మండలాల భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని, భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు నమ్ముతారన్నారు. అనంతరం పోచంపల్లి కిషన్‌రావు దేశ్‌ముఖ్‌ను పీఠాధిపతి ఆశీర్వదించారు.

మహిళా మెడలో నుంచి పుస్తెలతాడు అపహరణ

నవతెలంగాణ జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని దత్తగిరి కాలనీ మానయ్య మేస్త్రి ఇంటిముందు ఓ మహిళ మెడలోంచి మూడున్నర తులాల బంగారు గొలుసును.. ద్విచక్ర వాహనంపై వచ్చిన దుండగులు ఎత్తుకెళ్లారు. కాగా దుండగులను పట్టుకోవడానికి రెండు బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నామని.. త్వరలోనే పట్టుకుంటామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

నాగిల్‌గిద్దలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవతెలంగాణ-మనూరు

నాగిలిగిద్ద మండల కేంద్రంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు డా.పట్లోల సంజీవ రెడి, డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు పట్లోల సుధాకర్ రెడ్డి బుధవారం క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని యువకుల్లో ప్రతిభను వెలికి తీయటం కోసం ఇలాంటి టోర్నమెంట్‌లు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆటలో గెలుపు ఓటమి అనేది సహజమని.. క్రమశిక్షణతో కూడిన ప్రతిభ కనబర్చాలని క్రీడాకారులను కోరారు.

వెల్మకన్నె వార్డుమెంబర్ రాజీనామా

నవతెలంగాణ-కౌడిపల్లి

వెల్మకన్నె గ్రామ ఇన్‌ఛార్జి సర్పంచ్, కార్యదర్శిలు సమస్యలను పరిష్కరించడలో విఫలమయ్యారని ఆరోపిస్తూ.. 6వ వార్డు మెంబర్ కరోళ్ల శ్యామల రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని బుధవారం ఎంపీ డీఓ భారతికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 2019లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఆరో వార్డు మెంబర్‌గా గెలిచానన్నారు. అయితే వార్డులో సమస్యలు పరిష్కారం అవుతలేవని.. సర్పంచ్, సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లినా పట్టిం చుకోలేదన్నారు. వీధిలైట్లు పాడయ్యాయని సర్పంచ్ దృష్టికి తీసుకుపోతే.. సెక్రటరీని అడగమని, సెక్రటరీని అడిగితే సర్పంచ్‌ని అడగమని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా రంన్నారు తప్పా..సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. అలాగే అక్రమ కట్టడాలకు ప్రోత్సహిస్తున్నారు. దీంతో వారి తీరు నచ్చక రాజీనామా చేసినట్టు తెలిపారు.

కంటి వెలుగును విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హవేళీఘన్‌పూర్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం కంటి వెలుగు కార్యక్రమంపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థాయిలో సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు ప్రతీ ఒక్కరు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఎంపీడీవో శ్రీరామ్, మండల వైద్యాధికారి వినయ్ సుశీల్, సర్పంచులు రాజేందర్ రెడ్డి, దేవా గౌడ్, రమేష్, పంచాయతీ సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.



చేగుంట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, విజయవంతం చేయాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ప్రత్యేక అధికారి జయరాజ్‌లు అన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ అధ్యక్షతన అధికారులకు, ప్రజాప్రతినిధులకు, పంచాయతీ కార్యదర్శులకు, సమీక్ష నిర్వహించారు. జనవరి 18న ప్రారంభం కానున్న కంటివెలుగు కార్యక్రమాన్ని సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలన్నారు. ఎంపీడీవో ఆనందం మేరీ, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెద్దబాలశిక్ష అందజేత

నవతెలంగాణ-చేగుంట



మండలంలోని చందాయిపేట ప్రాథమిక పాఠశాల విద్యా ర్థులకు పెద్ద బాలశిక్ష పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. అరమిత్ర ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న 3వ, 4వ, 5వ తరగతి విద్యార్థులకు పెద్దబాలశిక్ష పుస్తకాలను పంపిణీ చేశారు. ఆర్గమిత్ర ఫౌండేషన్ ఫౌండర్ జెఎస్ అరవింద్ కుమారుడు దివంగత గౌతమ్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం పెద్ద బాలశిక్ష పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఊర్మిళ, ఉపాధ్యాయులు రాజశేఖర్, శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, ఉపసర్పంచ్ సంతోష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలి

నవతెలంగాణ-మెదక్ రూరల్



ఇంటి పన్ను వసూళ్ళలో వేగం పెంచాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మునిసిపల్ కమిషనర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్‌హాల్‌లో మెదక్, నర్సాపూర్, తూప్రాన్, రామాయంపేట మునిపాలిటీలలో పన్నుల వసూళ్లు, వేకెంట్ ల్యాండ్స్‌లో ఏంక్రోచ్మెంట్ టాక్స్, ట్రేడ్ లైసెన్స్ పన్ను, గ్రం థాలయ సెస్, హరిత హారం, పట్టణ సుందరీకరణ, పార్కు ల ఏర్పాటు, స్మశానవాటికలు, వెజ్, నాన్ వెజ్ మార్కె ట్‌ల నిర్మాణాల ప్రగతి, శానిటేషన్, చెత్త సేకరణ తదితర అంశా లపై మునిసిపల్ కమిషనర్లతో సుదీర్ఘంగా సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. డిమాండ్ మేరకు పన్నుల వసూళ్ల ఆశాజనకంగా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. బిల్ కలెక్టర్ల పర్యవేక్షణలో బృందాల వారీగా క్షేత్ర స్థాయిలో పర్యటించి లక్ష్యం మేరకు అసెస్మెంట్ చేసి పన్ను ల వసూళ్ల రాబట్టాలన్నారు. ప్రతి రోజు విధిగా మాని టరింగ్ చేస్తూ వివరాలను ఎప్పటి కప్పుడు సిడిఎంఏ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. అదేవి ధంగా ప్రభుత్వ సంస్థలు ఎంత మేర పన్నులు చెల్లిం చాల్సి ఉన్నది? నోటీసులు ఇచ్చారా ? వారి నుండి స్పందన ఎలా ఉన్నదో వెంటనే తనకు వివరాలు అందజేయచాలని ఆదేశించారు. పట్ట ణాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్లు సర్వే చేసి ఇంకా ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోని వారికి అవగాహన కలి గించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేలా చూడా లన్నా రు. మునిపాల్టీకి ఇంకా అవసరమున్న జె.సి.బి, ట్రాక్టర్, డోజర్ వంటి వాహనాల కొనుగోలుకు కౌన్సిల్‌లో ప్రతి పాదనలు సమర్పించాల్సిందిగా ప్రతిమ సింగ్ సూచిం చారు. మునిసిపల్ కమీషనర్లు కౌన్సిలర్ల వెంట వార్డులలో తిరిగి శానిటేషన్ పనులు పరిశీలించాలని, జీవ వ్యర్థాలను డీగ్రేడ్ చేసేలా చూడాలని సూచించారు. ప్రతి వార్డులో తెలంగా ణ క్రీడా ప్రాంగణం, పార్క్ ఏర్పాటు చేయడంతో పాటు ప్లే గ్రౌండ్, చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేయాలన్నారు. వీటితోపా టు మరిన్ని అంశాలపై మున్సిపల్ కమీషనర్లకు పలు సూచనలు చేశారు మునిసిపల్ కమీషనర్లు, జానకి రామ్ సాగర్, మోహన్, యాదగిరి, వెంకట్ గోపాల్, ఆయా మున్సి పాల్టీ లు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హత్ సే హత్ జోడోయాత్రను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నర్సాపూర్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఈనెల 26 నుంచి చేపడుతున్న హత్ సే హత్ జోడో అభియాన్ యాత్రను విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్‌లో బ్లాక్ కాంగ్రెస్ కార్యకర్తతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేయగా.. ముఖ్యఅతిథిగా ఆవుల రాజిరెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్‌లు ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించేందుకే ఏఐసీసీ ఆదేశాలతో రేవంత్ రెడ్డి రెండు నెలల పాటు రాష్ట్రంలో ఈ యాత్రను చేపడుతున్నట్టు తెలిపారు. ఈ యాత్ర విజయవంతానికి బ్లాక్ కాంగ్రెస్ నాయకులు సైనికుల పని చేయాలని సూచించారు. రాష్ట్ర నాయకులు ఆంజనేయులు గౌడ్, సోమన్న గారి రవీందర్ రెడ్డి, నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం, ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ మణిదీప్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టియూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- చేగుంట



మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఎస్టియూ క్యాలెండర్‌ను ఉపాధ్యాయులతో కలిసి ఎంపీపీ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి జయరాజ్‌లు ఆవిష్కరిం చారు. ఎస్టీయూ మండల అధ్యక్షులు మనోహర్రావు, ప్రధాన కార్యదర్శి పెంట గౌడ్, రాష్ట్ర కార్యదర్శి నర్సింలు, ఉపాధ్యా యులు సిద్ధిరాములు, మాస సలో మి, సమ్ము ద్దిన్, కిషన్, రాములు, కిషన్, రమ్యశ్రీ ,వీణ, తదితరులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం



నవతెలంగాణ-పటాన్‌చెరు

వడ్డే ఓబన్న పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. మండలంలోని చిట్కుల్ వడ్డెర కాలనీలో బుధవారం జరిగిన ఓబన్న జయంతిలో వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఓబన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. స్వాతంత్ర పోరాటంలో ఆంగ్లేయులతో ధైర్యంగా పోరాడిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అను చరుడుగా, సర్వ సైన్యాధ్యక్షుడుగా వడ్డే ఓబన్న కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయటం బడుగు బలహీనవర్గాల కు ఇచ్చిన గుర్తింపు గా ఆయన అభివర్ణించారు. పోరాటంలో నరసింహారెడ్డి కుటుంబాన్ని కాపాడుకుంటూ వచ్చారని చెప్పారు. వడ్డే ఓబన్న త్యాగాలను భావితరాలు గుర్తించేలే ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు దుర్గయ్య,కృష్ణ, వెంకటేశ్, ముత్తంగి పిఎసిఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఎంపిటిసి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం, వడ్డే సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతోనే 211సర్వేనెంబర్‌లో భూ సర్వేలు

నవతెలంగాణ-గుమ్మడిదల



నిరంతరం నియోజకవర్గ ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముందుంటారని.. అన్నారం పంచాయతీలోని 211 సర్వే నెంబర్‌లో ఎమ్మెల్యే సహకారంతోనే నేడు సర్వేలు జరు గుతున్నాయని స్థానిక బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బాధిత రైతుల కోసం ఎమ్మెల్యే కృషి చేస్తుంటే.. స్థానిక బీజేపీ నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడానికి ఎమ్మెల్యేపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. సమయం వచ్చినప్పుడు వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని జెడ్పీటీసీ కుమార్ గౌడ్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే టి.నందీశ్వర్ గౌడ్ హయాంలోనే 261 సర్వే నంబర్‌లో ఎన్నో అవకతవకలు జరిగాయని జెడ్పీటీసీ ఆరోపించారు. వాటిని సరి చేయడంలో ఆలస్యమైనప్పటికీ.. పూర్తి చేస్తున్నామన్నారు. ఇకపై ఎమ్మెల్యే కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. బీఆర్ఎస్ నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, ఎం.నరేందర్ రెడ్డి, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, తిరుమల వాసు, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, ఆలేటి సంజీవరెడ్డి, వినోద్ గౌడ్, పోన్నపోయిన వేణు, గ్రామ వార్డు సభ్యులు సంఘం శేఖర్ గౌడ్, దర్గా శ్రీనివాస్, నరహరి, నినాగోస్వామి, మాజీ ఉప సర్పంచ్ తుపాకుల రాజు, దర్గా బిక్షపతి మండల గ్రామ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షల్లో ఛాయిస్ ప్రశ్నలు పెంచాలి



నవతెలంగాణ-జహీరాబాద్

పదో తరగతి పరీక్షల్లో ఛాయిస్ ప్రశ్నలు పెంచాలని.. వ్యాసరూప ప్రశ్నలను సెక్షన్ల వారీగా పెట్టాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఈఓకు బుధవారం వినతిపత్రం అందజశారు. ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి టి.రాజేష్ మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులకు మానసిక ఒత్తిడిని దూరం చేసే విధంగా ప్రశ్నాపత్రంలో 30శాతం ఛాయిస్ ప్రశ్నలు పెంచాలన్నారు. 11 పేపర్లను 6 పేపర్లుగా కుదించడం ఆహ్వానించదగ్గ విషయం అయినప్పటికీ.. ఆబ్జెక్టివ్ ప్రశ్నలైన 2, 3 మార్కుల ప్రశ్నలకు ఏలాంటి ఛాయిస్ ఇవ్వలేదన్నారు. వ్యాసరూప ప్రశ్నలు కూడా ఇచ్చిన సమయంలో అన్ని రాయాలని నిబంధన పెట్టారన్నారు. దీంతో సెలబస్ మొత్తం ఒకే పేపర్‌లో విద్యార్థులు రాయాల్సి వస్తోందని.. దానికి సమయం కూడా సరిపోదన్నారు. మరోపక్క విద్యార్థులు సైతం ఒత్తిడికి గురవుతారన్నారు. ఈ పరీక్షలు రాస్తున్న విద్యార్థులంతా కరోనా సమయంలో ఆన్‌లైన్‌లో సరిగ్గా డిజిటల్ విద్య అందుబాటులో లేని సమయంలో చదువుకున్నారని.. ఈ పరిస్థితితో కనీసం ఛాయిస్ లేకుండా చేస్తే విద్యార్థులు నష్టపోతారన్నారు. అంతేకాకుండా రోజు విడిచి రోజు పరీక్షలు నిర్వహించాలన్నారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని ఛాయిస్ పెంచాలన్నారు. ఉపాధ్యక్షులు మల్లేష్, చంద్రవర్ధన్, ముజసిరాలి పాల్గొన్నారు.

కొండాపూర్ కస్తూర్బా హాస్టల్ ఎస్ఓను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి, కొండాపూర్



సమయ పాలన పాటించకుండా, ఇష్టారీతిని విధులు నిర్వహిస్తున్న కొండాపూర్ మండల కస్తూర్బా హాస్టల్ ఎస్ఓను వెంటనే సస్పెండ్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో రాజేష్‌కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. కొండాపూర్ మండల కస్తూర్బా గాంధీ హాస్టల్ ఎస్ఓ మేడం సమయ పాలన పాటించడం లేదన్నారు. ఇష్టారీతిన విధులు నిర్వహిస్తున్నదని ఆరోపించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టట్లేదన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు అడిగితే.. 'పెట్టింది తినాలి.. ఎక్కువ మాట్లాడొద్దు' అంటూ బెదిరిస్తున్నదని ఆరోపించారు. మీటింగ్స్ పేరుతో బయటికి వెళ్తూ.. విధులు సక్రమంగా నిర్వహిస్తలేదన్నారు. వెంటనే ఆమెను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి కవిత, మహేశ్వరి, శ్రీవాణి, అఖిల, మమత, అశ్విని, దీపిక, కల్పన తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో అయ్యప్ప ఆలయాభివృద్ధికి కృషి





నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని అటవీ ప్రాంతంలో గల పందివాగు వద్ద ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి అందరి సహకారం అవసరమని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆలయ నిర్మాణంలో భాగంగా మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత రెడ్డితో కలిసి ఆలయ నిర్మాణ స్లాబ్ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే నర్సాపూర్‌లో మొట్టమొదటిసారిగా అధునా తనమైన అంగులతో ఈ అయ్యప్ప పుణ్య దివ్య క్షేత్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈ ఆలయ నిర్మాణానికి నాలుగు కోట్ల పైచిలుకు నిధులు వ్యయం అవుతున్నాయని.. సంక్రాంతి పండగ అనంతరం ఇంజనీర్లను పిలిపించి శబరిమల అయ్యప్ప ఆలయం తరహాలో నిర్మిస్తామన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మెన్ చంద్ర గౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ రాజు యాదవ్, రాష్ట్ర బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, టిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు సుధీర్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు భోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు పంబళ్ల బిక్షపతి, నాయకులు కుమ్మరి నాగేష్, ఆంజనేయులు గౌడ్, రాకేష్ గౌడ్, అయ్యప్ప స్వాములు కరుణాకర్ రెడ్డి, దేవా గౌడ్, నాగరాజు తదితరులు ఉన్నారు.

పార్టీలు కాదు.. అభివృద్ధి ముఖ్యం



నవతెలంగాణ- చేగుంట

రాజకీయ పార్టీలు కాదు గ్రామాలభివృద్ధి ముఖ్యమని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. చేగుంట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్, రెడ్డిపల్లి, కసాన్పల్లి, పెద్ద శివనూర్, చిన్న శివునూరు తదితర గ్రామాల్లో తన సొంత నిధులతో ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేసి బుధవారం ప్రారంభించారు. సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో లైటను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పార్టీల జెండాలను పక్కకు పెట్టి అందరం కలిసి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామన్నారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. తాను గెలిచే నాటికి ప్రారంభం కాకుండా ఉన్న గోదాములను నిర్మించడా నికి కృషి చేసినట్టు వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో దుబ్బాక నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సీసీ రోడ్లు ఏర్పాటు కోసం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు.

పాస్‌బుక్కులు ఇచ్చి.. పొజిషన్ చూయించాలి

నవతెలంగాణ-గుమ్మడిదల



మండలంలోని అన్నారం గ్రామంలో గల 261 సర్వేనెంబర్‌లోని ప్రభుత్వ భూములను 1984 నుండి పేదలు సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని.. ఆ భూములను ధరణి పోర్టల్‌లో పొందుపరిచి అర్హులైన ప్రతీ ఒక్కరికి పాస్‌బుక్కులు అందజేసి.. రైతులకు పొజిషన్ అప్పజెప్పాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నర్సిములు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం బృందం సర్వే నిర్వహిస్తున్న భూవల్ని పర్యటించగా.. సారవంతమైన భూములు ఉన్నాయని తెలిసిందన్నారు. రైతులు ఆహార పంటల్లో వరి, కందితో పాటు కూరగాయలు టమాటా, చిక్కుడు, వంకాయ, ఆకు కూరలు లాంటి పంటలు పండించుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. ఆ రైతులకు వెంటనే కొలతలు నిర్వహించి పొజిషన్ చూపించాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి.. ఉదయం నుంచి కొలతల నిర్వహణ చేపడుతున్నామని చెప్పినప్పటికీ.. స్థానిక రెవెన్యూ సర్వేస్ అధికారులు 12 దాటినా కొలతలు చేపట్టలేదన్నారు. దాంతో రైతులు ఉదయం నుంచి పడిగాపులు కాసారన్నారు. అధికారులు సమయానికి కొలతలు నిర్వహించి రైతులకు వెంటనే పొజిషన్ చూపించా లన్నారు. గ్రామ పంచాయతీలో మీసేవా నిర్వహిస్తున్న ప్పటికీ ఒకరే ఆపరేటర్ ఉండడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. కాబట్టి మరొకరిని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయని.. ఆ భూముల్లో పరిశ్రమలు వెంచర్‌లు ఏర్పడ్డాయని.. అలాంటి భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని గతంలో ఇచ్చిన పేద రైతులకు తిరిగి పంపిన చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రాజు రైతులు తదితరులు పాల్గొన్నారు.

మైలాన్ యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



ఖాజిపల్లి మైలాన్ పరిశ్రమల్లో యాజమాన్యం నిర్లక్ష్యం గానే ముగ్గురు కార్మికులు మృతి చెందారని.. ఈ ప్రమాదా నికి బాధ్యులైన యాజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.రాజయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మృతి చెందిన కార్మిక కుటుంబాలకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. ఈ ప్రమాదానికి పరిశ్రమ యజమాన్యమే కారణమని ఆరోపిం చారు. కార్మికుల భద్రత కోసం పరిశ్రమలో ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కెమికల్ దగ్గర పని చేసే సందర్భంలో విశాలమైన గది ఉండాలని, వెలుతురు ఉండాలన్నారు. అయితే ప్రమాదం జరిగినప్పుడు చిన్న రూంలో కెమికల్ దగ్గర పనులు చేయించారన్నారు. అనుభవం ఉన్న కార్మికులను పనిలో పెట్టకపోవడం ద్వారా ఈ ప్రమాదం జరిగిందన్నారు. దీనికి యజమాని పూర్తిగా బాధ్యత వహించాలి, యజమాన్యాన్ని వెంటనే అరెస్టు చేయా లన్నారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కేసు నమోదు చేసి నాలుగు రోజులు అవుతున్నా.. ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ప్రమాదం జరిగి ముగ్గురు చనిపోతే.. ఉత్పత్తిని మాత్రం ఆపలే దన్నారు. కార్మికుల ప్రాణాల కంటే ఉత్పత్తి లాభాలే యాజమాన్యానికి ముఖ్యం అన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రతతోపాటు, సేఫ్టీ సౌకర్యాలు కల్పించాలన్నారు.

దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి



నవతెలంగాణ-కొండాపూర్

ప్రభుత్వంతో పాటు దాతల సహకారం అందితే పాఠశాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంఈఓ భీమ్ సింగ్ అన్నారు. మండల ప్రజా పరిషత్ పాఠశాల ఎంపీపీఎస్ తమిళబాయ్ తాండాలో తులసి రవీందర్ రెడ్డి మరియు పాఠశాల అధ్యాపకురాలు ఎం.మలవేణి పాఠశాలకు రూ.50 వేలతో బెంచీలు, డెస్కులు, కుర్చీలు అందజేశారు. జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య, ఎంఈఓ భీమ్ సింగ్, ఎంపీడీవో విజయలక్ష్మి, జడ్.పి.హెచ్.ఎస్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ చేతుల మీద ఫర్నిచర్స్‌ను బుధవారం ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయురాలు అలవేణి.. అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు ఏవి ఉన్నా తమకి తెలియచేస్తే తన వంతుగా సహాయం చేస్తానని తులసి రవీందర్ రెడ్డి చెప్పారు. జిల్లా పరిషత్ సీఈవో ఎల్లయ్య మాట్లాడుతూ.. మారుమూల తాండ విద్యార్థులకు ఉపాధ్యాయురాలు అలవేణి చేసే సహాయం అభినందనీయమన్నారు. అలాగే బాత్రూంలో మరియు ప్రహరీ గోడ సహకారానికి నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానన్నారు. పాఠశాలల విద్యార్థుల సంఖ్య బాగా పెరిగిందని.. ఈ విధంగా సేవ చేసే కార్యక్రమాలు చేయడం సంతోషకరమని ఉపాధ్యాయులను ఎంఈఓ భీమ్ సింగ్ ప్రశంసించారు. సర్పంచ్ శాంతి ఉపసర్పంచ్ మోహన్, అధ్యాపకురాలు మహేశ్వరి, సిఆర్పి జ్యోతి, ఆనందం విలేజ్ సెక్రటరీ శాంతిప్రియ మరియు హరిదాస్పూర్ విలేజ్ సెక్రటరీ రోహిత్, ఎస్ఎంసి చైర్మన్ సుభాష్ పాల్గొన్నారు.

బీహారీ వాసి అంత్యక్రియలకు రూ.10,000 సాయం

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



బీహార్ నుంచి పొట్ట కూటి కోసం వలస వచ్చి.. బొల్లారం మున్సిపల్ ప్రాంతంలోని ఎస్సీ కాలనీలో నివసిస్తున్న శివలాల్ (35) గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెల్సుకున్న ప్రముఖ సంఘ సేవకుడు, సామాజిక వేత్త, మానవతావాది, బీజేపీ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి.. మృతుని కుటుంబాన్ని బుధవారం పరామర్శించారు. శివలాల్‌కు భార్య ఇద్దరు పిల్లలు ఉండగా.. కుటుంబ పెద్ద చనిపోవడంతో వారు రోడ్డున పడ్డారు. వారి ధీన పరిస్థితిని చూసి చలించిపోయిన ఆనంద కృష్ణారెడ్డి.. అమ్మ మీకు నేనున్నా అంటూ ధైర్యం కల్పించారు. ఏ కష్టం వచ్చినా నాకు ఫోన్ చేయమని భరోసానిచ్చారు. అనంతరం శివలాల్ అంత్యక్రియల కోసం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కాగా బాధిత కుటుంబ సభ్యులు, స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంద్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. 'నాకు కృతజ్ఞతలు చెప్పే ముందు దయచేసి మీరందరూ హెల్త్ పాలసీ, బీమా పథకం చేయించుకోవాలి. ఈ రోజుల్లో ఏ టైంలో ఏ ఇబ్బంది వస్తుందో తెలియట్లేదు.. ముందు జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి' అని సూచించారు.



మన ఊరు-మన బడి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని రేగులపల్లి ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మన బడి నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సర్పంచ్ జెల్లా ఐలయ్యతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు.దాచారం 124 సర్వే నంబర్ యందు అర్హులైన రైతులకు పరిహారమందజేతలో పలు అవకతలు జరిగాయని, న్యాయం చేయాలని బాధితులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. అర్హులైన రైతులకు అన్యాయం జరగకుండా ప్రత్యేక చోరవచూపాలని తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావుకు ఎమ్మెల్యే సూచించారు.

జీవ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-వర్గల్



భాస్వరం కరిగించి జీవ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించినట్లు మండల వ్యవసాయ అధికారి శేషశయన తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడకుండా భాస్వరం కరిగేందుకు జీవ ఎరువులు వాడాలని రైతులకు సూచించారు. బుధవారం రోజున జబ్బపూర్,గౌరారం గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో రైతులకు అవగాహన కల్పించారు. భాస్వరం కరిగేందుకు పి.ఎస్.బి ని ఒక లీటరు మందులో బాగా మాగిన పశువుల ఎరువును కలిపి ఒక ఎకరం పొలంలో చల్లుకోవలని సూచించారు. ఈ జీవ ఎరువును అన్ని రకాల పంటలలో వాడవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో గో సేవ



నవ తెలంగాణ-సిద్దిపేట

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో గోశాలలో గోవులకు ఆకుకూరలు, కూరగాయలు అందించామని వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతుగా పేదలకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, అర్వపల్లి హరికిరణ్ , తుడుపునూరి కష్ణవేణి , సెక్రటరీ చకిలం రవి, శ్రీధర్, కోశాధికారి తిమ్మిశెట్టి విజయలక్ష్మి, గ్రీటింగ్స్ చైర్మన్ మర్యాల వీరేశం ,పి ఆర్ ఓ అయిత శంకర్, ఉప్పల రమేష్ , తిమ్మిశెట్టి వీరేశం, కాసనగోట్టు శ్రవణ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాపాడుకుందాం

నవతెలంగాణ-మెదక్‌డెస్క్



కార్మిక వ్యతిరేక, మతోన్మాద విధానాలను అవలంబిస్తున్న కేంద్రంలోని బీజేపీని ఓడించి కార్మిక హక్కులు కాపాడుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వేణుగోపాల్ పిలుపునిచ్చారు. సీఐటీయూ అఖిలభారత మహాస భలు ఈనెల 18 నుంచి 22 వరకు కర్ణాటక రాష్ట్రం బెంగళూరు పట్టణంలో నిర్వహిస్తున్న సందర్భంగా బుధవారం ఆయన జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి అధ్యక్షత వహించగా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి గిరిధర్ రావు రమేష్ రవి కుతుబుద్దీన్ రాజులు, శ్రీనివాస్ మల్లయ్య సుదర్శన్ పాల్గొన్నారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్‌తో మేలు



నవతెలంగాణ-మర్కుక్

పేదలకు సీఎంఆర్ఎఫ్‌తో మేలు కలుగుతోందని ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన తెడ్డు నర్సింలుకు రూ.60 వేల సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాడ ప్రసన్న సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ మర్కుక్ మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పులికంటి భాస్కర్ రెడ్డి తదితరులున్నారు.


జిల్లాస్థాయి చెస్ పోటీల్లో ఫైనల్‌కు చేరిన గణేష్



నవతెలంగాణ జగదేవపూర్

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా స్థాయి వాలీబాల్, చెస్ క్రీడోత్సవాలు బుధవారం నిర్వహించారు. గజ్వేల్‌లో నిర్వహించిన క్రీడల్లో జగదేవపూర్ మండలానికి చెందిన వార్డ్ సభ్యులు చెస్ పోటీల్లో మచ్చ గణేష్ ఫైనల్స్ చేరి రన్నర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా గణేష్‌ను పలువురు అభినందించారు.

అక్రమ లేఅవుట్ల తొలగింపు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు గ్రామ పంచాయతీలో అక్రమ లేఅవుట్లను పంచాయతీ పాలకవర్గం బుధవారం తొలగించింది. పట్టణ ప్రణాళిక జిల్లా కమిటీ ఆమోదం లేని ప్లాట్ లను(డీటీపీసీ) గుర్తించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సహాయం



నవతెలంగాణ-ములుగు

బహిలంపూర్ గ్రామానికి చెందిన చిన్న పెంటయ్య అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కొమురవెల్లి దేవస్థానం మాజీ డైరెక్టర్ ఎంజాల ఐలేష్ యాదవ్ బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు రూ.ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు.

సఖీ సెంటర్‌కు మతిస్థిమితం కోల్పోయిన అమ్మాయి

నవతెలంగాణ -మద్దూరు



మతిస్థిమితం కోల్పోయిన ఓ అమ్మాయి దూల్మిట్ట మండలం శిబ్బి తండా తిరుగుతూ కనివించడంతో పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి సఖీ సెంటర్‌కు అప్పగించినట్లు ఎస్సై నారాయణ తెలిపారు.

ఏరియా ఆసుపత్రిలో శ్రమదానం



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలక కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం శ్రమదానం కార్యక్రమాన్ని సూపరింటెండెంట్ డా.హేమరాజ్ సింగ్ ఆధ్వర్యంలో కస్తూర్బా మెడికల్ కాలేజ్ విద్యార్థినులు, ఆసుపత్రి సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఆసుపత్రి లోపల,అలాగే పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు.పేషెంట్లకు ఇన్ఫెక్షన్లు సోకకుండా ఆసుపత్రి ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీ బాగా పనిచేస్తుందన్నా రు. ఆసుపత్రిలో మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తాము అహర్నిశలు శ్రమిస్తున్నామని,ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల్ని సంప్రదించకుండా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రావాలని విజ్ఞప్తి చేశారు.ఆసుపత్రికి సహాయ సహకారాలు అందించే దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

మానవీయం

ఆ కుటుంబానికి పెద్ద కష్టం

- దీనస్థితిలో భవన నిర్మాణ కార్మికుడి కుటుంబం
- రోడ్డు ప్రమాదంలో తండ్రి మృతి
- పక్షవాతం తో బాధపడుతున్న తల్లి
- ఇబ్బంది పడుతున్న చిన్నారులు
- మనసున్న దాతలు చేయూతనందించాలని వేడుకోలు

నవతెలంగాణ-వర్గల్

పీకల్లోతు కష్టాల్లో ఉన్న కుటుంబాన్ని రోడ్డు ప్రమాదం మరింత కబళించి వేసింది. పుట్టెడు కష్టాల్లో ఉన్న వాళ్లకి రోడ్డు ప్రమాదం మరిన్ని కష్టాలను తెచ్చిపెట్టింది. తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. తల్లి పక్షవాతంతో బాధపడుతోంది. ఈ దయనీయ పరిసస్థితుల్లో ఉన్న ఆ కుటుంబం వర్గల్ మండలంలోని వేలూరు గ్రామంలో నివాసం ఉంటోంది. అనంతగిరిపల్లి గ్రామానికి చెందిన బండ్ల నర్సింలు(38), భాగ్య(32)లకు 14 సంవత్సరాల క్రితం వివాహం అయ్యింది. వీరికి ఇద్దరు సంతానం అమ్మాయి అఖిల(13), అబ్బాయి బాబు(11). అమ్మాయి స్థానిక ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నది. అబ్బాయి ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. తల్లి భాగ్యకు మూడు సంవత్సరాలుగా మూర్ఛవ్యాధి, పక్షవాతం కారణంగా అనారోగ్యంతో భాదవుడుతున్నది. తండ్రి నర్సింలు భవన నిర్మాణ కార్మికుడిగా పని చేసేవాడు. నవంబర్ నెలలో నర్సింలు కూలీ పనికి ములుగు మండలంలోని బండ మైలారం గ్రామానికి వెళ్లేవాడు. పని ముగించుకుని ఇంటికి వచ్చే సమయంలో మైలారం గ్రామ శివారులో హర్యానా రాష్ట్రానికి చెందిన లారీ ఢీ కొట్టడంతో నర్సింలుకు తీవ్ర గాయాలయ్యాయి. నర్సింలును ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి అక్కడే మృతి చెందాడు. భర్త చనిపోయిన్నప్పటి నుంచి భాగ్య రోజు ఎడవడంతో తనకు పక్షవాతం ఎక్కువైంది. కాళ్లుచేతులు సరిగ్గా పనిచేయడం లేదు. పక్షవాతం కారణంగా భాగ్య అన్నం కూడా తన చేత్తో కలిపి తినలేని పరిస్థితిలో ఉన్నది. రోజు అఖిల వాళ్ల అమ్మకు అన్నం కలిపి తినిపిస్తుంది. పక్షవాతం కారణంగా భాగ్య ఏ పని చేయలేకపోతున్నది. ఒంటరైన భాగ్య కుటుంబానికి వారి అమ్మమ్మ(80) ఏళ్ల వృద్ధురాలు తోడుగా ఉంటున్నది. రాత్రిళ్లు భాగ్యకు ఫిట్స్(మూర్ఛ) రావడంతో చిన్నారులు ఇద్దరు భయభ్రాంతులకు గురవుతున్నారు. భాగ్య అనారోగ్యంతో ఉండడంతో ఆ వృద్ధురాలే తోడుగా ఉంటున్నది. భర్త నర్సింలు సొంత గ్రామమైన అనంతగిరిపల్లి గ్రామంలో ఇల్లు లేకపోవడంతో వేలూరు గ్రామంలో భాగ్య తండ్రి రెండు గదులు ఉన్న డాబా ఇల్లు కొని ఇచ్చారు. ప్రస్తుతం ఈ కుటుంబం ఆ ఇంట్లోనే ఉంటున్నది. ఇల్లు శిథిలావస్థకు చేరడంతో వర్షాకాలంలో నీరు లీకేజీ అవుతోంది. ఇల్లు సరిగ్గా లేకపోవడంతో భాగ్య, ఇద్దరు చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. నర్సింలుకు తన సొంత గ్రామంలోని అనంతగిరిపల్లిలో 20 గుంటల భూమి ఉన్నది. నర్సింలు మరణించిన తరువాత తెలిసినవారు ఎవ్వరూ లేకపోవడంతో రెండు నెలలుగా రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసినా ఎలాంటి ఫలితం లేదు. ఒంటరిగా ఉంటున్న భాగ్య కుటుంబానికి అండగా ఎవ్వరు లేకపోవడంతో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతోంది. కష్టాల్లో ఉన్న తమను ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని చిన్నారులు కోరుతున్నారు.



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

నవతెలంగాణ-చేర్యాల



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయని జనగామ ఎమ్మెల్యే ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ముస్త్యాల గ్రామంలో రూ.కోటి 20 లక్షలతో నూతనంగా నిర్మించబోయే అదనపు తరగతి గదులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్ర పాలనలో ఉన్నప్పుడు విద్యార్థులకు పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయని, విద్యుత్, నీటి సమస్య ఉండేదని గుర్తు చేశారు. నేడు సీఎం కేసీఆర్ పరిపాలనలో విద్యార్థులు నాణ్యమైన భోజనంతోపాటు ఉన్నతమైన విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి అలవాట్లను ఆలోచనలను పాటించి ఉత్తమ విద్యార్థిగా రూపొందాలని పేర్కొన్నారు. ముస్త్యాల గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పెడతల ప్రతాపరెడ్డి చిన్నప్పుడు చదువుకున్న ప్రభుత్వ పాఠశాలకు సహాయం అందించడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. కన్న ఊరును, చదివిన పాఠశాలను మర్చిపోకుండా పాఠశాలకు దాదాపు రూ. 15 లక్షలు ఖర్చుపెట్టిన ప్రతాపరెడ్డికి ప్రభుత్వం నుంచి కతజ్ఞతలు తెలిపారు. ప్రతాప్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పాఠశాల అభివద్ధికి తోడ్పడాలని సూచించారు. అనంతరం పెడతల ప్రతాపరెడ్డిని శాలువాతో సత్కరించి కాళ్లకు పాదాభివందనం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి, ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్, వైస్ చైర్మన్ పుర్మ వెంకటరెడ్డి,ఎన్నారై దంపతులు పెడతల బాల మణి, ప్రతాపరెడ్డిలు,తహసీల్దార్ ఎస్.కె.ఆరిఫా, మండల పంచాయతీ అధికారి మహమూద్ అలీ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చింతల విజయ్ కుమార్, ఎంఈఓ మొగుళ్ల నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెట్లను నరికినందుకు ప్రధానోపాధ్యాయునికి జరిమానా

మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ముస్త్యాల ప్రభుత్వ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి అడ్డుగా ఉన్నాయని నాలుగు చెట్లను ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి నరికించడంతో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అతనికి రూ.4,016 జరిమానా విధించి గ్రామపంచాయతీ సెక్రటరీ ద్వారా రసీదును అందజేశారు.

మోడల్ గ్రంథాలయం నిర్మిస్తాం: ఎమ్మెల్సీ

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో మోడల్ గ్రంథాలయం నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నిధులు మంజూరు చేసినట్లు మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి తెలిపారు. శిథిలావస్థకు చేరుకున్న పాత గ్రంథాలయం స్థలాన్ని బుధవారం వారు పరిశీలించారు. సిద్దిపేట పట్టణంలో ఉన్న గ్రంథాల మాదిరిగానే గజ్వేల్ లో నిర్మిస్తామని తెలిపారు. అందుకు సంబంధించిన నిధులు మంజూరైనట్లు వారు పేర్కొన్నారు. మోడల్ గ్రంథాలయంలో అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చూస్తామన్నారు. పోటీ పరీక్షలకు కావలసిన మెటీరియల్ ప్రస్తుతానికి అందుబాటులో ఉందని వారు పేర్కొన్నారు. నూతన గ్రంథాలయం ఏర్పాటు సంబంధించిన డిజైనర్ వెంటనే తయారు చేయాలని సంబంధిత శాఖ అధికారులకు వారి ఆదేశించారు. పాత స్థలంలోని నిర్మిస్తే ఉపయోగ ఉంటుందని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్, కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్, బి ఆర్ ఎస్ పార్టీ నేత కళ్యాణ్కర్ నర్సింగరావు కలిసి స్థలం విషయంలో చర్చించామని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు కూరాకుల శ్రీనివాస్, మామిడి విద్యారాణి శ్రీధర్, కొండపోచమ్మ డైరెక్టర్ నిమ్మ రమేష్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, బి ఆర్ ఎస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుధినం.. జన స్వరం 'నవతెలంగాణ'

నవతెలంగాణ-బెజ్జంకి



అసంఘటిత కార్మికులు, ప్రజా సమస్యలను అనునిత్యం తనదైన శైలిలో వెలుగులోకి తీసుకొస్తూ అనుధినం.. జన స్వరంగా ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నవతెలంగాణ దినపత్రిక నిలుస్తోందని గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 2023 నూతన సంవత్సర నవతెలంగాణ క్యాలెండర్‌ను పంచాయతీ కార్యదర్శి ప్రణీత్‌రెడ్డి, కారోబార్ బోనగిరి లక్ష్మన్, సిబ్బంది శంకర్, శివ, రాములు, పారిశుధ్య కార్మికులు రాజయ్య, దుర్గయ్య ఆవిష్కరించారు. స్వేరోస్ జిల్లా కో ఆర్డినేటర్ ఉప్పులేటి బాబు,బీఎస్పీ మండల కన్వీనర్ లింగాల శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతకింది పర్శరాం,టీపీవైఎస్ మండలాధ్యక్షుడు వడ్లూరీ పర్శరాం,స్థానికులు బోనగిరి ఆనందం,కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌ను ఎత్తేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలి

నవ తెలంగాణ-సిద్దిపేట



యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌ను ఎత్తేసే ఆలోచనను ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానం ఎంతటి ప్రమాదకరమైనదో విదేశీ విశ్వవిద్యాలయాలను భారత్‌లోకి ఆహ్వానిస్తూ మోడీ సర్కార్ ఇటీవల విడుదల చేసిన ముసాయిదా పత్రం మరోసారి తేటతెల్లం చేసిందన్నారు. అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిన విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకునేందుకు, ఫీజులు, అడ్మిషన్లపై నియంత్రణ ఎత్తివేస్తున్నాం అంటూ విశ్వవిద్యాలయ గ్రాంట్ల సంఘం (యుజిసి) ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసిందన్నారు. ఉన్నత విద్యను విదేశీ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలు వాస్తవానికి 1990 నుంచే మొదలయ్యాయని, విదేశీ విశ్వవిద్యాలయాలను భారత్‌లోకి ఆహ్వానించేందుకు సంబంధించిన బిల్లు 1995లో పార్లమెంటులో ప్రవేశపెట్టిన తొలిసారే విమర్శలు వెల్లువెత్తడంతో వెనక్కిపోయిందని అన్నారు. 2005-06లోనూ ప్రయత్నాలు జరగ్గా కేబినెట్ దశలోనే ఉపసంహరించు కోవాల్సివచ్చిందని, ఆ తర్వాత యూపీఏ 2 అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి ప్రయత్నమే జరిగితే వామపక్షాలు తిప్పికొట్టాయని అన్నారు. భారత్ లాంటి దేశాల్లో సాంఘిక శాస్త్రాలే కాకుండా జీవశాస్త్రం, ఇంజనీరింగ్ వంటి సైన్స్ చదువులు సైతం స్థానిక జీవన పరిస్థితులకు అనుగుణంగా ఉండాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్, జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు సంజు, ఆముదాల రంజిత్, జిల్లా సహాయ కార్యదర్శులు కర్రోల్ల నవీన్, నాచారం శేఖర్, రామగల్ల నవీన్, నాయకులు సంతోష్ , మధు మణికంఠ, నరేష్, ఉమర్, భాను పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవ్‌పూర్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు డాకురి సంపత్ అన్నారు. కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఎమ్మార్వోకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుదూర ప్రాంతాల నుండి సుమారు గా 250 పైచిలుకు విద్యార్థిని,విద్యార్థులు చదువు కొనసాగిస్తున్నారని, కనీస వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,విద్యార్థులకు సరిపడా మూత్ర శాలలు,మరుగుదొడ్లు లేవని,బోధన, బోధనేతర సిబ్బంది కూడా లేరని,విద్యార్థులకు సమయానుకూలంగా బస్ లు నడవకపోవడం వల్ల కొంత మంది విద్యార్థులు కళాశాలకు హాజరు కాలేక పోతున్నారని వాపోయారు..సీఎం సొంత జిల్లా సొంత నియోజకవర్గం పరిధిలోనే విద్యార్థులు ఇన్ని ఇబ్బందులు ఎదుర్కుంటుంటే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు..వెంటనే విద్యార్థుల సమస్యలు దష్టిలో ఉంచుకుని సమస్యలు వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో రాబోయే వారం రోజుల్లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రమేష్, శ్రీను,అరవింద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడాకారులను సన్మానించిన ఎంపీ

నవ తెలంగాణ-మిరుదొడ్డి



జాతీయ స్థాయి క్రీడాపోటీలకు మిరుదొడ్డి మండల కేంద్రానికి చెందిన అందే చేతన్, గొట్టం నవీన్, వేముల యువతేజ, మద్దెల పర్శరాములు, అందే పవన్ ఈ నెల 13 నుంచి 17వ తేదీ వరకు కర్ణాటకలోని మంగళూర్ యూనివర్సిటీలో జరిగే జాతీయ యూనివర్సిటీ పోటీలకు ఎంపికయ్యారని మాజీ ఎంపీటీసీ భైరవ తెలిపారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీ కాంప్ కార్యాలయం హైదరాబాద్ లో క్రీడాకారులకు . ఘనంగా సన్మానించారు.మిరుదొడ్డి మండల కేంద్రం నుంచే ఐదు మంది క్రీడాకారులు జాతీయ యూనివర్సిటీ పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారులి.వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. భవిషత్ లో క్రీడాకారులకు ప్రాధాన్యతనిచ్చి,క్రీడ రంగాన్ని మరింత గా ప్రోత్సహిస్తానన్నారు. కర్నాటకలో జరిగే జాతీయ పోటీల్లో రాణించి తెలంగాణ పేరుని నిలబెట్టాలని క్రీడాకారులకు సూచించారు.బాల్-బ్యాడ్మింటన్ లో మిరుదొడ్డి నుంచి జాతీయ స్థాయిలో పోటీ పడేలా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చిన మాజీ ఎంపీటీసీ భైరయ్య ను అభినందించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ వల్లాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ చల్లూరి మల్లేశం, బి.ఆర్.ఎస్ నాయకులు సిద్ధి భూపతి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బందికి రక్త నమూనాలు సేకరణ

నవతెలంగాణ-తొగుట



పోలీస్ హెల్త్ ప్రొఫైల్‌లో బాగంగా సిబ్బందికి రక్త నమూనాలు సేకరించామని వైద్య అధికారి రాధాకిషన్ తెలిపారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలీసు సిబ్బందికి రక్త నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు మండల పరిధిలోని పోలీసు సిబ్బందికి హెల్త్ ప్రొఫైల్ అప్డేట్ చేయడానికి రక్త నమూనాలను సేకరించామన్నా రు.సేకరించిన రక్త నమూనాలు తెలంగాణ డయా గ్నొస్టిక్ హబ్ కి పంపించి నట్లు పేర్కొన్నారు.28 మంది సిబ్బందికి గాను 18 మంది రక్త నమూనాల ను సేకరించామని అన్నారు.మిగత వారికి రెండవ దఫా హెల్త్ క్యాంప్ లో రక్త నమూనాలను సేకరిస్తామని తెలిపారు. ల్యాబ్ టెక్నీ షియన్ విజయ్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థులకు బ్యాగులు అందజేత

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, బెడ్ షీట్స్, బ్యాగులను ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థులకు కోట్ల రూపాయలు ఖర్చు చేసి నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. విద్యార్థులు అందరూ శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులకు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని అన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా ముందస్తుగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి బాలమల్లు యాదవ్, గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాస్ ,తుమ్మ గణేష్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇటీవల బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సత్య ప్రకాష్‌ను బుధవారం మండల ముదిరాజ్ సంఘం తరఫున శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బీసీ రత్న రాష్ట్ర అవార్డ్ గ్రహీత రాగుల రాజు ముదిరాజ్ ఆయనతో పాటు మండల కోశాధికారి కొంపెల్లి శ్రీనివాస్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు రొయ్యల కర్నాకర్ ముదిరాజ్, పిట్ల నర్సింలు ముదిరాజ్ ,మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఉపసర్పంచ్ బాలకిషన్ ముదిరాజ్ , యూత్ నాయకులు క్రాంతి కుమార్ ముదిరాజ్ ఆసుపత్రి సిబ్బంది జితేందర్ రెడ్డి, ఏఎన్ ఎమ్, ఆశావర్కర్లు తదితరులు ఉన్నారు.

రాష్ట్రంలో ఏరులై పారుతున్న మద్యం

నవ తెలంగాణ-సిద్దిపేట



కేసీఆర్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు తాగడానికి మంచి నీళ్ల కరువయ్యాయని, బెల్ట్ షాప్‌లు, మద్యం దుకాణాలు చాలా పెరిగిపోయి మద్యం ఏరులై పరుతోందని ఏఐపీఎస్‌యూ రాష్ట్ర నాయకులు కొండ ప్రశాంత్ అన్నారు. బుధవారం ఏఐపీఎస్‌యూ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మద్యం కారణంగా పేద, మధ్య తరగతి కుటుంబాల గొడవలకు దిగుతున్నారని తెలిపారు. బెల్టు షాపులను మూయించాల్సిన పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజు, శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యువజన కబడ్డీ ఉత్సవాలకు ఆదర్శ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-చిన్నకోడూరు



నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 16 వరకు కర్ణాటక రాష్ట్రంలోని హుబ్లీలో జరగనున్న 26వ జాతీయ యువజన ఉత్సవాలకు చిన్నకోడూరు మండలంలోని ఆదర్శ పాఠశాల, కళాశాల ఇబ్రహీంనగర్‌కు చెందిన ఇంటర్ సీఈసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎస్కే హుస్సేన్ ఎంపికయ్యాడు. ఇటీవల జిల్లా కేంద్రంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ ఎంపికలో కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు పాల్గొనగా ఇందులో మంచి క్రీడ నైపుణ్యాన్ని ప్రదర్శించి హుస్సేన్ ఎంపికయ్యాడు. ప్రిన్సిపల్ పద్మలత గారు మాట్లాడుతూ జాతీయ ఉత్సవాల్లో సైతం ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు రాష్ట్రానికి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ క్రీడల్లో క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ గుండి ప్రవీణ్ ని స్థానిక సర్పంచ్ నెమలి సుభాష్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని లద్నూర్ జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం విద్యార్థులు స్వయం సపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆరే లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించడంలో విద్యార్థులు ఉపాధ్యాయుల కష్టాలను తెలుసుకోవడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ పాకాల జయ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డె ఓబన్న జయంతి వేడుకలు

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం చౌరస్తా వద్ద వడ్డె ఓబన్న జయంతి వేడుకలను వడ్డెర సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు. వడ్డెర సంఘం నాయకులు విజయ్, సంతోష్,స్వేరోస్ జిల్లా కో ఆర్డినేటర్ ఉప్పులేటి బాబు, బీఎస్పీ మండల కన్వీనర్ లింగాల శ్రీనివాస్, ఏఐవైఎఫ్ జిల్లాధ్యక్షుడు సంగెం మధు, కాంగ్రెస్ నాయకులు శానగొండ శ్రావణ్, చెప్యాల శ్రీనివాస్, టీపీవైఎస్ మండలాధ్యక్షుడు వడ్లూరీ పర్శరాం పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాలలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండలం మగ్దుంపూర్ ప్రాథమిక పాఠశాలలో నాయకులు వాసరి యాదగిరి సహాయంతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు దాత వాసరి యాదగిరి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారి ప్రసాద్ రెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేందర్ , ఉపాధ్యాయులు నారాయణ , అర్షద్, విజయలక్ష్మి రేణుక తదితరులు పాల్గొన్నారు.




రవాణారంగ కార్మికుల భారీ ర్యాలీ

ఆటో, ట్రాలీ, ఇతర వాహనాలతో సంగారెడ్డికి తరలి వచ్చిన కార్మికులు













స్లాబ్ కూలి 11 మందికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-మర్కుక్

దేవాలయాల పున:నిర్మాణంలో ఒక్కసారిగా స్లాబ్ కూలి 11 మందికి తీవ్రగాయాలైన సంఘటన మండల కేంద్రం వర్ధరాజ్‌పూర్ గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని వర్ధరాజ్‌పూర్ గ్రామంలో వీరాంజనేయ స్వామి ఆలయ పున:నిర్మాణానికి ప్రభుత్వం రూ.80 లక్షలు మంజూరు చేసింది. దీంతో దేవాలయాల నిర్మాణానికి బాల సుబ్రహ్మణ్య స్వామి అనే కాంట్రాక్టర్ కొన్ని నెలల క్రితం పనులు ప్రారంభించారు. బుధవారం స్లాబ్ వేస్తున్న క్రమంలో ఒక్కసారిగా కూప్పకూలడంతో తమిళనాడుకు చెందిన 11 మంది కూలీలకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను ప్రాథమిక చికిత్స నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ఈ విషయమై ఆర్ అండ్ బి ఇంచార్జి ఏఈ శ్రీనివాస్ ను వివరణ కోరగా కాంట్రాక్టరు తమ పర్మిషన్ లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని తెలుపడం గమనార్హం. కూలీలను హడావుడి పెట్టడం, ఏఈ పర్యవేక్షణ లోపం, నిర్లక్ష్యంతో 11 మంది కూలీల ప్రాణం మీదికి వచ్చింది గ్రామస్థులు వాపోయారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నవ తెలంగాణ-మిరుదొడ్డి

పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కో ఆప్షన్ సభ్యుడు హైమద్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సిద్దిపేట జిల్లా మీరు దొడ్డి మండలం అల్వాల గ్రామంలో స్థానిక సర్పంచ్ కిష్టయ్యతో కలిసి కోఆప్షన్ సభ్యుడు అహ్మద్ సి ఎం ఆర్ పి చెక్కులను పంపించేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ దిలీప్ రెడ్డి బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ప్రసాద్ నాయకులు మధు బాబు కిరణ్ నాగరాజు నితిన్ సాయిలు కష్ణ మల్లయ్య లక్ష్మణ్ పలువురు పాల్గొన్నారు.

దేశబోయిని నర్సింహులుకు సన్మానం

నవతెలంగాణ- గజ్వేల్

రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా జాతీయ యువజన సంఘాల అధ్యక్షులు దేశ బోయిన నరసింహులును ఘనంగా సన్మానించారు. బుధవారం హైదరాబాదులోని శిల్పా రామం భవనంలో ఆయన ను సన్మానించారు. 2012వ సంవత్సరంలో భారత దేశం తరపున నాంనెట్ అయిన గజ్వేల్ వాసి దేశబోయిని నర్సింహులును హైదరాబాద్ శిల్పారామంలో నిర్వహిస్తున్న రాష్ట్ర యువజన ఉత్సవాల ముగింపు సమావేశంలో రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు.

తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-మర్కుక్



మర్కుక్ నూతన తహసీల్దార్‌గా భాగ్యరేఖ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. బుధవారం రెడ్డి సంఘం మర్కుక్ మండలాధ్యక్షులు రాజన్నగారి సుధాకర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఆమెను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ములుగు డివిజన్ అత్మ కమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి తదితరులున్నారు.

చిన్ననాటి స్నేహితుల కలయిక



నవ తెలంగాణ-దౌల్తాబాద్

32 ఏళ్ల తర్వాత బాల్య మిత్రులు మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో బుధవారం రాత్రి కలుసుకున్నారు. 1989-90లో పదో తరగతి పూర్తి చేసి 32 సంవత్సరాల తర్వాత మొదటిసారి అందరూ కలిశారు. వారి కష్టసుఖాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కె రాజయ్య మాట్లాడుతూ తామంతా పదో తరగతి పూర్తి చేసుకుని బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాలలో స్థిరపడ్డామన్నారు. మూడు దశాబ్దాల తర్వాత అందరం కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. దౌల్తాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు పబ్బ అశోక్ , బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పోతరాజుకిషన్, గొల్ల శ్రీనివాస్ ఉపాధ్యాయుడు, కోనాపూర్ ఉప సర్పంచ్ అందే రాజిరెడ్డి, శివదయాల్, మధుసూదన్ రెడ్డి, జిల్లా శ్రీనివాస్, కిష్టయ్య, దర్శన్ ,రమేష్, నర్సింలు, తిరుమలాపూర్, నర్సింలు సూరంపల్లి ,ఎర్రయ్య, సత్యం, పోస్ట్ మాస్టర్ కరికే శంకర్ పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో ధర్మకర్తల మండలి సమావేశం

నవ తెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయంలో ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు చేశారు. బుధవారం కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ గీస భిక్షపతి అధ్యక్షతన సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఆలయ ఈవో బాలాజీ, ప్రధానార్చకులు మహాదేవుని మల్లికార్జున్, ధర్మకర్తలు మరుపల్లి శ్రీనివాస్ ,చెట్కూరి తిరుపతి, కాసర్ల కనకరాజు, జూటోత్ స్వప్న, మల్లేశ, కందూరి సిద్దిలింగం, కొంగరి గిరిధర్, గడ్డం మహేష్ యాదవ్, పచ్చిమడ్ల సిద్దిరాములు, సూటిపల్లి బుచ్చిరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెంటనే రైతు రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ ప్రభుత్వం వెంటనే రైతుల వ్యవసాయ రుణాలను మాఫీ చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. బుధవారం నంగునూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. అప్పుల భారంతో రాష్ట్రంలోని రైతులు గోసపడుతుంటే ప్రభుత్వం దాటవేత ధోరణితో వ్యవహరించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో రుణాలు మాఫీ చేయకుంటే జిల్లా కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు.

రక్షకభటులకు రక్త పరీక్షలు

నవతెలంగాణ-ములుగు

విధి నిర్వహణలో ఉన్న రక్షకభటులకు రక్త నమూనాలు సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై రంగకృష్ణ తెలిపారు. బుధవారం ములుగు ప్రభుత్వ ఆసుపత్రిలో పోలీసు సిబ్బందికి రక్త పరీక్షలు నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ దీప్తి, లాబ్ టెక్నీషియన్ భారతి, వైద్య పోలీస్ సిబ్బంది ఉన్నారు.

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నవ తెలంగాణ-సిద్దిపేట

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని బాలాగౌడ్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై మండిపడుతున్నారని తెలిపారు. ఈ నెల 26న నుంచి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తలపెట్టనున్న హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాయకులు తాడూరి శ్రీనివాస్ గౌడ్, బొమ్మల యాదగిరి, అత్తు ఇమామ్, నరసయ్య పంతులు, ముద్దం లక్ష్మి ,సూర్య వర్మ , మజహార్ మాలిక్, శంకరయ్య, తిరుపతి రెడ్డి ఫాయాజ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-గజ్వేల్

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షులు ఎం.రవీందర్ అన్నారు. గజ్వేల్ మండల టీఎస్‌యూటీఎఫ్ కార్యాలయంలో గజ్వేల్ మండల అధ్యక్షులు యం. రవీందర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మహాసభల నిర్వహణ సమావేశం బుధవారం గజ్వేల్‌లో నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు వలి అహ్మద్, రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రా రెడ్డి, సత్యనారాయణ , జిల్లా కార్యదర్శులు యస్. సుధాకర్ , జి, వెంకట్ కిరణ్, ప్రభావతి. మండల ప్రధాన కార్యదర్శి యం. సక్రియ నాయకులు టి.శ్రీనివాస్ రెడ్డి, ఎస్. వేంకటేశం , యం శ్రీనివాస్ , జె. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులు చదివితేనే సమాజంలో గుర్తింపు

నవ తెలంగాణ-రాయపోల్

ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదిగితేనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని గజ్వేల్ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ వెంకటేష్ అన్నారు. బుధవారం రాయపోల్ మండలం రాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గజ్వేల్ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు100 స్పోకెన్ ఇంగ్లీష్ గ్రామర్ బుక్స్ అందజేశారు. సత్య సాయి సేవ సమితి సభ్యులు శంకరయ్య, లింగం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సత్తయ్య పాల్గొన్నారు.

యూనియన్ భవనానికి స్థలం ఇవ్వండి

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్కు స్థలం చూపించి భవనం నిర్మించి ఇవ్వాలని కోరుతూ ఆ యూనియన్ సభ్యులు బుధవారం మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళికి వినతిపత్రం అందించారు. డ్రైవర్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పాషా, మహేందర్ రెడ్డి, జాంగిర్ రెడ్డి, కర్ణాకర్, భాస్కర్, చంటి, రాజు, భూపాల్ రెడ్డి, జోసఫ్, మల్లేష్, వెంకట్, హాజీ, నరేష్, ఈశ్వర్, ప్రసాద్, ఐలయ్య, తిరుపతి పాల్గొన్నారు.

కత్తెర పురుగు నివారణకు చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-గజ్వేల్

కత్తెర పురుగు నివారణకు చర్యలు చేపట్టాలని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, సస్యరక్షణ అధికారి సునీత తెలిపారు. బుధవారం గజ్వేల్ మండలం అమ్మది పూర్ గ్రామంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అంతకుముందు మొక్కజొన్న పంటలను వారు పరిశీలించారు.

కంటి వెలుగును ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

నవ తెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు కార్యక్రమం గురించి ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని గజ్వేల్ మండల పరిషత్ అధ్యక్షురాలు దాసరి అమరావతి శ్యామ్ మనోహర్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.